APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం | 20 ఫిబ్రవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 165 | పేజీలు : 12 | వెల : 5/-



రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ

2 లో..





కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

2 లో..

## ఏప్రిల్ నుంచి సర్!

- పలు రాష్ట్రాల్లో ఎన్నికల జాబితా సవరణ
- ఆయా రాష్ట్రాలకు ఈసీ ఆదేశాలు జారీ
- తెలంగాణలోనూ కొనసాగనున్న ప్రక్రియ



2 లో..

## ప్రజల సొమ్ము దుబారా

- రాజకీయ పార్టీల ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్
- పేదలకు విద్య, వైద్యం తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే
- సీజేఐ ధర్మాసనం వ్యాఖ్యలు



2 లో..

# మోసకారి కాంగ్రెస్




## ఆరు గ్యారెంటీలు సహా హామీలపై స్పష్టత ఇవ్వాలి

- ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేపట్టాలి
- ఈ బడ్జెట్‌లో కేటాయింపులతో నిజాయితీ చాటాలి
- సిఎం రేవంత్‌కు బీఆర్ఎస్ ఉపనేత కెటిఆర్ లేఖ






**హైదరాబాద్, నీలగిరివార్త :** ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా, ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్ లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బ్జడెట్‌లో కేటాయింపులు చేయాలని లేని పక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తు చేశారు. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు


మిగతా 2వ పేజీలో..



### దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి

- 8మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు
- తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

2 లో..



### గద్దర్ జ్యూరీ కమిటీలో మార్పు

- స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా తమ్మారెడ్డి

2 లో..



### నైజీరియా గనిలో విషవాయువుల లీక్

- 37మందిని బలి తీసుకున్న ఘటన

2 లో..



### జోగిపేట బస్టాండ్‌లో భారీ చోరీ

- బస్సు ఎక్కుతున్న మహిళ బ్యాగులో బంగారం చోరీ
- ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు

2 లో..



## మన ఆలోచనలకు అందనంతగా ఏఐ

- మానవ అభివృద్ధిలో ఏఐది కీలక భూమిక
- భారత్‌లో ఏఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని

మిగతా 2వ పేజీలో..

## ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్

- పోస్టింగ్‌ల కోసం పోలీసుల తొత్తు వ్యవహారాలు
- క్యాతన్‌పల్లిలో బలమున్నా మంత్రి వివేక్ దుర్మార్గం
- వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. అప్పుడు చూపిస్తాం
- మీడియాతో హరీష్‌రావు
- జైలులో బాల్క సుమన్‌కు బీఆర్ఎస్ శ్రేణుల పరామర్శ



**ఆదిలాబాద్, నీలగిరివార్త :** ప్రజలిచ్చినతీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకుగాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు. అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవలక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని

మిగతా 2వ పేజీలో..

## దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్

- కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్
- ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు



**రాయపూర్ :** ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా

మిగతా 2వ పేజీలో..

## వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

- ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం
- అధికారంలోకి రావడం ఖాయం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత




**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని, సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించ వద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా

మిగతా 2వ పేజీలో..



### తెలంగాణ ఇంటర్ హాల్ టిక్కెట్లు విడుదల

- మార్చిలో జరగనున్న పరీక్షలకు ఏర్పాట్లు

2 లో..



### మంత్రి వివేక్ సమీక్ష అవసరం, అనివార్యం.

- బాల్క సుమన్, నల్లాల ఓదెలు గొప్ప పాఠం..
- మాయలో మంత్రి అంటూ అత్యధికుల అభిప్రాయలు.

2 లో..

## ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ


- సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సిఎం, మంత్రులకు అభినందన
- తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సిఎం, మంత్రుల భేటీ
- మేడారం జాతర నిర్వహించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు.

## ఏప్రిల్ నుంచి పలు రాష్ట్రాల్లో ఎన్నికల సవరణ

**సర్ ప్రక్రియపై ఆయా రాష్ట్రాలకు ఈసీ ఆదేశం**



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ పక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ఈ మేరకు పలు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు అత్యవసరంగా లేఖలు రాసింది. ఏప్రిల్ నుంచి ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పక్రియ ద్వారా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదును అత్యంత పారదర్శకంగా నిర్వహించనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మొత్తం 20కి పైగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ ఆదేశాలు జారీ చేసింది. వాటిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ / కాశ్మీర్, లడఖ్, కర్ణాటక, ఒడిశా, జార్ఖండ్, సిక్కిం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర, మహారాష్ట్ర, దాద్రా నగర్ హవేలీ, డామన్ దయ్యూ ఉన్నాయి.

## ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

- పేదలకు విద్య తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు



కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది.

## దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి

**8మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు**

**హైదరాబాద్, నీలగిరివార్త :** దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది. విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజినీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. విజిలెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇంజినీర్లు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. మొత్తం 8 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. వారిపై మరింత శాఖాపరమైన విచారణ కూడా చేపట్టే అవకాశం ఉంది.

## మంత్రి వివేక్ సమీక్ష అవసరం, అనివార్యం.

- బాల్క సుమన్, నల్లాల ఓదెలు గొప్ప పాఠం..
- మాయలో మంత్రి అంటూ అత్యధికుల అభిప్రాయలు.



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :** కోల్ బెల్ట్ లో వ్యక్తి పూజలో నిమగ్నమైన వారికి, మావోయిస్ట్ ఉద్యమాల పేరుతో కాలం వెళ్లదీస్తున్న కొందరు వ్యక్తులకు, నాడు మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నల్లాల ఓదెలు గుర్తింపు ఇస్తే సరైన సమయం చూసి ప్రజలు తమ మాటతో కాకుండా ఓటుతో సమాధానం చెప్పడం నల్ల నేల చరిత్ర చెప్పే గొప్ప పాఠం. ప్రార్థనలు ప్రభువులకు, ప్రసాదం పాలెగాళ్లకు సొంతం అన్నట్లుగా మారిన కాదు మార్చిన కోల్ బెల్ట్ అర్బన్ మావోయిస్ట్ రాజకీయా క్రీడలో బలి మేకలుగా మారింది నల్లాల ఓదెలు, బాల్క అంతకంటే ముందే గడ్డం వినోద్ అన్నది స్పష్టం. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మాజీ మంత్రి, ప్రస్తుత బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై దశాబ్దంనారా క్రితం అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఓదెలు హయాంలో చిన్న పెద్ద అంటూ తేడ లేకుండా, రాజకీయ పార్టీలు అంటూ వ్యత్యాసం లేకుండా అందరినీ కలిసి నేరుగా అందరి అభిప్రాయాలను వినేవారు చేతనైన సహాయం చేయడం తన వ్యక్తిత్వం. అధికారంతో ముడిపడిన తన వ్యక్తిగత జీవితంలోకి వచ్చిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నా అనుకున్న వారికి అండగా నిలబడి ఎవ్వరితోనైనా తలపడటం లేదా బ్రతిమిలాడి సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అనడానికి అనేక ఘటనలు, సాక్ష్యాలు చెన్నూరు నియోజకవర్గంలో ఉన్నాయి. కుటి కోసం కోటి విద్యలతో ఓదెలు చెంత చేరిన ఏమీలేని వ్యక్తులు భూ వ్యాపారాలు, సెటిల్మెంట్స్, అక్రమ కేసులు, అక్రమ చర్యలకు పాల్పడుతూ అనతి కాలంలో కోటీశ్వరులుగా అవతరించడంలో నల్లాల అధికారం కొందరికి ఆయుష్షు పోసింది మరికొందరికి అన్యాయం చేసింది. తప్పు జరిగితే సర్దుకోవడం తనే నేరుగా బాధితులను క్షమాపణ కోరడం శత్రువులను కూడా మిత్రులుగా చేసుకోవడంలో జరిగిన కొంత ఆలస్యం, ఇతరుల కోసం అధికారం దుర్వినియోగం చేయడంతో అనేక ఆరోపణలతో నల్లాల ఓదెలు పేరుకు అధిష్టానం రెడ్ ఇంక్ గీత పెట్టింది. చెన్నూరు అభ్యర్థి బాల్క సుమన్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఇందారం వద్ద బాల్క అడుగు పెట్టిన సందర్భంలో ఒకరి ఆత్మాహుతి దాడితో చెన్నూరు నియోజకవర్గం రణరంగంగా మారింది. అధికారంలోకి వచ్చిన బాల్క సుమన్ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేశారు. అధికారం అంటే ఏమిటో తెలియని సామాన్యులకు అధికారం అందించారు. ఆపదలో ఉన్న తన అభిమానులకు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం విద్య దానం, ప్రాణ దానం, బాల్క ఫౌండేషన్ పేరిట కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం, ప్రభుత్వ పాఠశాల నుండి కళాశాల వరకు విద్యార్థులకు పుస్తకాలను అందించి బాసటగా నిలిచారు. చెన్నూరు రహదారి విస్తరణ చిరు వ్యాపారాల పై పోలీస్ లాఠీ ఛార్జ్, విద్యుత్ ఉద్యోగుల పై చెన్నూరు కౌన్సిలర్ల దాడి, మందమర్రిలో సింగరేణి ఒప్పంద కార్మికుల పై పోలీస్ లాఠీ ఛార్జ్, వార్తలు రాసే జర్నలిస్టులకు నిత్యం పోలీస్ వేధింపులు, గిరిజనుల భూములను అన్యాక్రాంతం చేసిన ముఠాను చూసీచూడనట్లు వదిలివేయడం జరిగింది. అధికార దుర్వినియోగం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అత్యంత సామాన్య ప్రజలే శక్తివంతం అని మరచిపోయి దురుసుగా నడుచుకోవడం, వ్యక్తిగత సహాయకులు అతి జోక్యం ప్రభుత్వ సంక్షేమ పథకాలు గులాబీ గుత్తా సొమ్ము అంటు, ముఖ్యంగా కొందరు ప్రముఖ పత్రికల విలేకరుల చెప్పుడు మాటలను విని డిక్టేటర్ గా మెదిలిన బాల్క అధికారం కోల్పోయారు. రాజకీయ కురుక్షేత్రంలో ఆర్థికంగా, రాజకీయంగా బాధితుడిగా ఉన్న వివేక్ ద్రుష్టి పెద్దపల్లి ఎంపీ స్థానం పై ఉన్న సమయంలో వివేక్ చెన్నూరు అభ్యర్థిగా రావాలని కోరుకుంది కేవలం రెక్క ఆడితే గని డొక్కా నిండని పేద ప్రజానీకం మాత్రమే. ఎన్నో ఆశలతో ప్రజలు మంత్రి వివేక్ వెంకటస్వామికి 2023లో అత్యధిక స్థాయిలో మెజారిటీ అందించి పట్టం కట్టి రాజకీయ రారాజును చేశారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కేవలం రోజుల వ్యవధిలో తన ముఖ చిత్రమే చిరునామాగా చెన్నూరు నియోజకవర్గంలో ప్రచారం చేసి డాక్టర్ వివేక్ వెంకటస్వామి భారీ మెజారిటీతో గెలుపొందటం తన కుమారుడికి రాజకీయ అవకాశం ఇవ్వడం అంటే అది ప్రజలు పెట్టుకున్న నమ్మకం. అలాంటి వెలకట్టలేని నమ్మకం రెండు సంవత్సరాల కాలంలో ఎందుకు సన్నగిల్లుతుంది?. స్వతహాగా వైద్యుడు అయిన సంబంధం లేని వృత్తిలో అడుగు పెట్టి దేశంలో పారిశ్రామిక విప్లవం సృష్టించిన కార్మిక శాఖ మంత్రివర్యులకు కార్మిక ప్రాంత ప్రజల హృదయంలో ఏమి ఉందో ఎందుకు తెలియడం లేదు?. బాధ్యత గల వృత్తిలో జర్నలిజం అడ్డుపెట్టుకొని కొందరు, అధికార గుర్తింపు, ఆస్తులు, పైరవీలతో ఇంకొందరు మాజీ ఎమ్మెల్యేలు నల్లాల, బాల్క రాజకీయ జీవితాలను పరమపద సోపానం లాంటి ఆటలో అత్యున్నత స్థానానికి చేరుకునే మెట్లుగా ఉన్నట్లు నమ్మించి నిండా ముంచిన వ్యక్తుల మాయలో మంత్రి అలాగే అయిన పుత్రరత్నం ఎంపీ ఉండటమే నేల మీద మనుషులు ఆదరణకు దూరం చేస్తుందని అత్యధికులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి కొత్త వ్యక్తిని బరిలో దింపే ఆలోచనలో విలేకరులు ఉంటే, మావోయిస్టుల పేరుతో సమాజాన్ని దోచుకున్న వ్యక్తులు కొత్త పార్టీ పేరిట కొత్త రాజకీయం చేయడం జరుగుతున్న నేపథ్యంలో కోల్పోతున్న ప్రజాదారణకు రెట్టింపు ప్రజాదారణ పొందే యజ్ఞం చేస్తే తప్ప రాజకీయ భవిష్యత్తు ఉన్న ఎంపీ వంశీ కృష్ణ రాజకీయ చరిత్ర సృష్టించలేరు.

## మన ఆలోచనలకు అందనంతగా ఏఐ

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలి పారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేథ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేథ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

## ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు.

## గద్దర్ జ్యూరీ కమిటీలో మార్పు

**స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా తమ్మారెడ్డి**

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినిమా రంగానికి ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ పక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో జ్యూరీ కమిటీలో కీలకమైన మార్పు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌లో భాగంగా ఇచ్చే 'స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, విశ్లేషకుడు తమ్మారెడ్డి భరద్వాజాను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో ఉన్న లెజెండరీ దర్శకుడు కె. రాఘవేంద్రరావు స్థానంలో ఇప్పుడు తమ్మారెడ్డి భరద్వాజ బాధ్యతలు స్వీకరించనున్నారు. చలనచిత్ర పరిశ్రమలో తమ్మారెడ్డికి ఉన్న సుదీర్ఘ అనుభవం, సామాజిక అంశాలపై ఆయనకున్న అవగాహనను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## నైజీరియా గనిలో విషయవాయువుల లీక్

**37మందిని బలి తీసుకున్న ఘటన**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** నైజీరియాలోని ఓ గనిలో విషవాయువులు లీకయ్యాయి. ఆ విష వాయువులను పీల్చి 37 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 26 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నార్త్ సెంట్రల్ నైజీరియాలోని ఓ గనిలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుందని అక్కడి పోలీస్ అధికారులు వెల్లడించారు. నార్త్ సెంట్రల్ నైజీరియాలోని ఎ÷-లాటూ రాష్ట్రంలోని ఓ గనిలో ఆకస్మికంగా లెడ్ ఆక్సైడ్, సల్ఫర్, కార్బన్ మోనాక్సైడ్ గ్యాస్‌లు లీక్ అయ్యాయి. ఈ వాయువులు మానవాళికి విషపూరితమైనవి. పైగా గనిలో వెంటిలేషన్ కూడా తక్కువగా ఉండడంతో వీటి ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఈ విష వాయువులను పీల్చి 37 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 26 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

## దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్

మొదటిపేజీ తరువాయి..

వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు.

## జోగిపేట బస్టాండ్‌లో భారీ చోరీ

**సంగారెడ్డి, నీలగిరివార్త :** సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పట్టపగలే భారీ చోరీ జరిగింది. ఓ శుభకార్యానికి వెళ్తున్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు.. ఆమె బ్యాగులోని 16 తులాల బంగారాన్ని అత్యంత చాకచక్యంగా అపహరించారు. అల్లాదుర్గానికి చెందిన చెగురి లక్ష్మి అనే వృద్ధురాలు.. హైదరాబాద్‌లోని తన మేనకోడలి కుమారుడి వివాహానికి హాజరయ్యేందుకు బయలుదేరింది. క్రమంలో అల్లాదుర్గం నుంచి జోగిపేట బస్టాండ్‌కు చేరుకున్న ఆమె.. అక్కడ దిగి, తన బంధువుతో కలిసి హైదరాబాద్ వెళ్లే మరో బస్సు ఎక్కేందుకు సిద్ధమైంది.అయితే బస్సు ఎక్కుతున్న సమయంలో ప్రయాణికుల రద్దీని అదునుగా చేసుకున్న గుర్తు తెలియని దుండగుడు.. ఆమె వద్ద ఉన్న బ్యాగు నుంచి 16 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించి పరారయ్యాడు. ఈ భారీ చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది.చోరీకి పాల్పడిన వ్యక్తిని గుర్తించేందుకు పోలీసులుచర్యలు చేపట్టారు.

## మోసకారి కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టుకోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటా యించకుంటే ప్రజల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని, మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నానని వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బ్జడెట్ లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నానని అన్నారు. వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాయించాల్సిన బాధ్యత మీాపై ఉంది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతి ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ. 2500లు అందజేస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క లబ్దిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈసారి బ్జడెట్ కేటాయింపుల్లో ఈ గ్యారెంటీ అమలుకు అడుగులు పడకపోతే ఆడబిడ్డలు ఊరుకునే ప్రసక్తే లేదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అలాగే కేసీఆర్ గారి హయాంలో తెలంగాణను పంజాబ్ నే తలదన్నేలా, దేశానికే ధాన్యాగారంగా తీర్చిదిద్దిన రైతులకు అందిన రైతుబంధును 15 వేలకు పెంచుతామని మాటిచ్చి మోసం చేసినందుకు ముందు క్షమాపణలు చెప్పి, ఆ మొత్తాన్ని బ్జడెట్ లో కేటాయించాలని అన్నదాతల పక్షాన కోరుతున్నాను. అలాగే ఇప్పటికే మూడుసార్లు పెండింగ్‌లో పెట్టిన రైతుబంధు పాత బకాయిలను కూడా చెల్లించాలన్న రైతుల డిమాండ్‌ను మీా ముందు ఉంచుతున్నాను. అలాగే కౌలు రైతులకు, రైతు కూలీలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వారి ఖాతాల్లో నిధులు జమ చేయాలని కోరుతున్నాను. కేవలం రైతులు, మహిళలకే కాదు, నిరుద్యోగులకిచ్చిన ప్రతి హామీ కూడా రెండేళ్ల నుంచి పెండింగ్ లోనే ఉంది. తొలి ఏడాదే రెండులక్షల ఉద్యోగాల భర్తీతోపాటు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలుకు కూడా బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని తెలంగాణ యువతీ యువకుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అలాగే ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న ఆర్థిక సహాయం అందజేయడానికి 2026-2027 బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరుతూ బీఆర్ఎస్ పక్షాన కోరుతున్నాను.ప్రజాపాలన పేరిట మరొక్కసారి ప్రజలను మభ్యపెట్టడానికి, నిట్టనిలువునా మోసగించడానికే సన్నాహాలు చేస్తున్నట్లు కనబడుతోంది. అలాగే పనికిరాని అంశాలను తెరపైకి తెచ్చి ప్రతిసారి అటెన్షన్ డైవర్ట్ చేయాలని మీరు చేస్తున్న కుట్రలు తెలంగాణ సమాజానికి అర్థమైపోయాయన్నారు. మొదటి క్యాబినెట్ లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని నాడు పీసీసీ అధ్యక్షుడిగా మీరు హామీ ఇచ్చిన విషయాన్ని మీరు మరిచిపోయినట్టు నటించినా, ప్రజలకు మాత్రం అన్నీ గుర్తున్నాయనే విషయాన్ని స్పష్టంచేస్తున్నాను. నాటి గ్యారంటీ కార్డులే ఇవాళ బాకీ కార్డులై మీా పాపాలను ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తున్నాయి.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద ఈ రెండేళ్లలో పెళ్లి చేసుకున్న ఆడిబిడ్డల తల్లులందరికీ తులం బంగారం బాకీ పడ్డారు. యువ వికాసం కింద రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇవ్వనే లేదు. విద్యార్థినులకు స్కూటీలు రానేలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా వేల కోట్లు బాకీ పేరుకుపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం పొంచి ఉంది. అని అన్నారు.

## వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

మొదటిపేజీ తరువాయి..

అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

## తెలంగాణ ఇంటర్ హాల్ టిక్కెట్లు విడుదల

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హాల్ టికెట్ల పక్రియ పూర్తయింది. మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థుల హాల్ టికెట్లను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తాజాగా విడుదల చేసింది. ఈ ఏడాది దాదాపు 9.9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండటంతో, బోర్డు అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. అయితే, విద్యార్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయంతో పాటు, వారి సంబంధిత కళాశాల ప్రిన్సిపాళ్ల నుండి ధ్రువీకరించిన హాల్ టికెట్లను తీసుకోవాలని బోర్డు సూచించింది.

## రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ

**హైదరాబాద్, నీలగిరివార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్‌స్టేషన్లలో 2023లో రేవంత్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి భూపాలపల్లి కోర్టులో హాజరునుంచి హైకోర్టు మినహాయింపు నిచ్చింది. బహిరంగ సభల్లో తనపై తీవ్ర ఆరోపణలు చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు రేవంత్‌పై 2 కేసులు నమోదయ్యాయి. ఈ రెండు కేసులను కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలుకు గండ్ర తరపు న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం 3 వారాలకు వాయిదా వేసింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శుక్రవారం
20.02.2026

# శ్రీ శక్తి మహిళా సమైక్య భవన నిర్మాణకి "స్థలదాత పోతుగంటి సోమేశ్వరావు "(లిఫ్ట్ చైర్మన్)

- శ్రీ శక్తి మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేసిన గ్రామసర్పంచ్ అమరబోయిన మట్టయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 19**

మునగాల: మండలపరిధిలోని గణపవరం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న శ్రీ శక్తి మహిళాసమైక్య భవనానీకి గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య, గురు వారంశంకుస్థాపన చేశారు.స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి,రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సహకారంతో గ్రామభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈకార్య క్రమంలో కొక్కిరేణిసొసైటీ చైర్మన్ చంద్రయ్య, పి.ఆర్.ఏ.ఇ.వసంత, ఏపీఓ శైలజ, గ్రామఉపసర్పంచ్,,వార్డు మెంబర్లు,గ్రామపెద్దలుతదితరులు పాల్గొన్నారు.




# అదుపు తప్పి కారు పల్టీ

**నడిగూడెం ప్రతినిధి నీలగిరి వార్త ఫిబ్రవరి 19**




నడిగూడెం:మండల పరిధిలోనిశుభకార్యానికి వెళ్లివస్తూ అదుపు తప్పి కారు పల్టీ కొట్టిన ఘటన గురువారం సాయంత్రం నడిగూడెం, కాగిత రామచంద్రపురం రహదారి లో చోటుచేసుకుంది. ప్రమాద విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై గంధమల్ల అజయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై అజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన పసుపులేటి యాదగిరి, తాళ్లూరి వెంకటేశ్వర్లు, కస్తూరి వీరభద్రం తో పాటు మరికొందరు మండలంలోని రామాపురం గ్రామంలో జరిగిన శుభకార్యంలో పాల్గొని తిరిగి వస్తుండగా మార్గమధ్యంలోని మూలమలుపులో వారు ప్రయాణిస్తున్న కారు ఒకసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెల్లి తాటి చెట్టును ఢీ కొట్టి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వెంకటేశ్వర్లు యాదగిరి వీరభద్రం గాయాలు కాగా కారులో ఉన్న అదే గ్రామానికి చెందిన పురోహితుడు చక్రధర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

# దేవరకొండలో శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ 396 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన శోభాయాత్రను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కాషాయ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజా వెంకటేశ్వర్లు పాల్గొనగా దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో రాధా మనోహర్ దాస్ ,రుద్ర శివ నంద సరస్వతీ స్వామిజి ,పోలే సంజయ్ కుమార్లు మాట్లాడారు.



# మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ తల్లులను దర్శించుకున్న

- పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ వనదేవతలను మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, గద్దెల వద్ద మొక్కలను చెల్లించుకున్నారు. వనదేవతల ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.



# చల్మెడ వ్యాఖ్యలు హాస్యాస్పదం

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కనికరపు రాకేష్ ధ్వజం- అమావాస్యకు పౌర్ణమికి వచ్చే చల్మెడకు అభివృద్ధి గురించి ఏం తెలుసు ?- వేములవాడ అభివృద్ధి చూసి ఓర్వలేకే చల్మెడ విమర్శలు.. ఆది శ్రీనివాస్ హయాంలోనే నియోజకవర్గ ప్రగతి!
- ఆది శ్రీనివాస్ చేపడుతున్న అభివృద్ధిని చూసే కాంగ్రెస్ లోకి నరాల శేఖర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు చేసిన వ్యాఖ్యలను వేములవాడ మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తీవ్రంగా ఖండించారు. గురువారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు కిందిస్థాయి నాయకులు రాసిచ్చిన కాగితాలను చూస్తూ చల్మెడ మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ పరిస్థితు లపై అవగాహన లేకుండా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం చూసి జనాలు నవ్వుకుంటున్నారని వారు విమర్శించారు. అమావాస్యకు పౌర్ణమికి చుట్టపుచూపుగా వచ్చే చల్మెడకు వేములవాడలో జరుగు తున్న అభివృద్ధి గురించి ఏం తెలుస్తుందని దుయ్యబట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేములవాడ ఏ విధంగా ఉండేది, ప్రస్తుతం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గెలిచిన తర్వాత పట్టణం ఎంతలా అభివృద్ధి చెందుతుందో ప్రజలు గమని స్తున్నారని వారు గుర్తు చేశారు.ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా దూసుకుపోతుంటే, ఆ ఓర్వలేకనే చల్మెడ ఇటువంటి అవాకులు చవాకులు పేలుతున్నారని ఆరోపించారు. తమ నాయకుడిని విమర్శిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరాల శేఖర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసే పార్టీలోకి వచ్చారని వారు వివరించారు. అనవసరపు విమ ర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని వారు హితవు పలికారు. అసలు చల్మెడ మనస్సాక్షిగా చెప్పుకోవాలని, ఆయన బిఆర్ఎస్ పార్టీలో ఉంటానన్న నమ్మకం ఆయనలో ఉందా అని వారు సూటిగా ప్రశ్నించారు. రాజకీయం కోసం విమర్శలు చేయడం మానుకుని వాస్తవాలను గ్రహించాలని వారు సూచించారు. ఈ సమావేశంలో వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# కార్మికులు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి'

- సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ కార్మికులకు పిలుపు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రాజీవ్ నగర్ లోని చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నంచందర్ గ్రూప్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేసినారు.ఈ సందర్భంగా పున్నంచందర్ మాటాడుతూ ప్రస్తుత వేగవంతమైన జీవన శైలిలో కార్మికులు తమ పనిలో నిమగ్నమై ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోందనీ ప్రముఖ సైకాలజిస్ట్ కె పున్నచందర్ తెలిపారు శారీరక శ్రమ, మానసిక ఒత్తిడి, అనారోగ్యకరపు ఆహార అలవాట్లు మరియు సరైన విశ్రాంతి లేకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు కార్మికుల్లో ఏర్పడుతున్నాయనీ అన్నారు. కార్మికులు తమ ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని పేర్కొన్నారు నిరంతర ఒత్తిడి, ఆర్థిక భారం, కుటుంబ బాధ్యతలు వంటివి మానసిక సమస్యలకు దారితీసే అవకాశం ఉందనీ తెలిపారు అలసట, నిద్రలేమి, చిరాకు, నిరుత్సాహం వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే నిపుణులను సంప్రదించాలి.కార్మికులు పాటించాల్సిన ముఖ్య సూచనలు చేశారు.సమతుల్య ఆహారం తీసుకోవడంరోజూ కనీసం 78 గంటల నిద్రమద్యపానం, పొగ త్రాగడం వంటి అలవాట్లకు దూరంగా ఉండడం నిరంతర వైద్య పరీక్షలు చేయించుకోవడం యోగా ధ్యానం వంటి పద్ధతులతో మానసిక ప్రశాంతత పెంపొందించుకోవా లని అన్నారు.పని సమయంలో భద్రతా నియమాలు పాటించడంయజమానులు కూడా తమ సంస్థల్లో ఆరోగ్య శిబిరాలు, కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించి కార్మికుల శారీరకమానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలనీ అన్నారు. ఆరోగ్యవంతమైన కార్మికులు ఉంటేనే కుటుంబం, సంస్థ మరియు సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందనీ తెలుపుతూ "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదాన్ని గుర్తుంచుకుని ప్రతి కార్మికుడు తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనీ అన్నారు. కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న థ్రిఫ్ట్ పథకం, నేతన్న బీమా, ప్రధానమంత్రి జీవిత సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవన జ్యోతి లాంటి పథకాల్లో చేరి వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయ హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అలువల ఈశ్వర్, అడ్వకేట్ దాసరి తిరుమల, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు మేషం రాజయ్య, రవీందర్ కార్మికులు పాల్గొన్నారు.




# మున్సిపల్ చైర్‌పర్సన్, నూతనంగా ఎన్నికైన వెర్నేని కుసుమ,వెంకటరత్నం బాబు దంపతులకు లారీ అసోసియేషన్ ఘన సన్మానం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 19**

మునగాల:కోదాడ మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, దంపతులను ది కోదాడ లారీ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గురువారం పట్టణంలోని వారి నివాసంలో అసోసి యేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కుసుమ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టడం పట్టణా నికి గర్వకారణమని, ఆమె నాయకత్వంలో కోదాడ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా తమ అసోసియేషన్ నాయకులు ఐదుగురు కౌన్సిలర్లుగా ఎన్నిక కావడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గం కోదాడ పట్టణ ప్రజల ఆకాంక్షాలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, కోశాధికారి జానీ బాబా, జాయింట్ సెక్రటరీ కోటేశ్వరరావు, సామా వెంకట్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రామారావు, రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాస్, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీను, గౌస్,తోట శ్రీను, గుండపునేని నాగేశ్వర రావు,విలాసకవీ నరసరాజు, ఆవుల బాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఛత్రపతి శివాజీ 396వ జయంతి

**- సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బహుజన చక్రవర్తి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని, నిజాంపేట్ ఆది జాంబావ ఆలయం వద్ద ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవలు సిపిఐ, దళిత సంఘాల ఆధ్వర్యంలో శివాజీ చిత్ర పటానికి పువ్వుల మాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్, దళిత రత్న అవార్డు గ్రహిత మేకల నాగేష్, కెవిపిఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎన్. బాలుపిరు మాట్లాడుతూ కేవలం క్షత్రియులే పాలించే అనే సమయంలో బహుజన చక్రవర్తిగా తన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్న యోధులు చత్రపతి శివాజీ అని అన్నారు. సమ సమాజం గురించి తమ వంతు ప్రయత్నం చేసి, మహిళలకు ప్రాధాన్యత కల్పించి రైతు రాజ్యం కావాలని రైతుని సైన్యంలో తీసుకుని తద్వార పరిపాలన కొనసాగి ంచిన చక్రవర్తి శివాజీ అని అన్నారు. తన రాజ్యంలో 30% ముస్లింలకు సైనికులలో బాధ్యత కల్పించి తన అంగరక్షకునిగా



ముస్లింకు చోటు కల్పించి సమానత్వాన్ని చాటిన గొప్ప వ్యక్తి చత్రపతి శివాజీ అని కొనియాడారు. కనుక ప్రతి ఒక్కరు చత్రపతి శివాజీ ఆశయ సాధన కోసం పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, శివ రెడ్డి, బాల కృష్ణ, నిర్మల, సత్తమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ మరియు మహాదేవపురం ప్రాంతాలలో నిర్వహించిన శివాజీ జయంతి ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహరాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ స్వరాజ్య స్థాపన కోసం చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని, సమాజంలో న్యాయం, ధర్మం కోసం పోరాడిన మహనీయుడిగా ఆయనను స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు ప్రసాద్, మధుసూదన్, రఘు, సురేందర్, దేవరాజు, గంగారం, ప్రవీణ్, దిలీప్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, మోట శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...



# దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు చేసిన ఏసీబీ అధికారులు

**- టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ వాట్సాప్ చాట్‌ల ద్వారా లంచాలు వసూలు చేసినట్లు గుర్తించిన ఏసీబీ...**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. అక్రమంగా వసూలు చేసిన సొమ్మును సూపర్‌వైజర్ భర్తకు చెందిన సంస్థకు మళ్లించినట్లు అధికారులు నిర్ధారణ కు వచ్చారు. ++3 అనుమతులు ఉన్న భవనాలకు అక్రమంగా ++5 వరకు అనుమతులు మంజూరు చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. మున్సిపల్ కమిషనర్, దుండిగల్ గాంధీమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాపై ఏసీబీ దాడులలో విస్తుత పోయే విషయాలు అధికారులు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం మేరకు, గురువారం అంటే 18.02.2026న, ఏాజదీ నగర రేంజ్-యూనిట్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించింది. దుండిగల్, గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా. పరిపాలనా రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, హాజరు రిజిస్టర్లు, చట్టబద్ధమైన రిజిస్టర్లు, పెండింగ్ దరఖాస్తులు మరియు మున్సిపల్ కార్యాలయం యొక్క మొత్తం పనితీరును ధృవీకరించడానికి ఏసీబీ బృందానికి ఆడిట్ మరియు సాంకేతిక సిబ్బందితో సహా సంబంధిత విభాగాలు సహాయం చేశాయి. సోదాల సమయంలో, ఈ క్రింది అవకతవకలు కనుగొనబడ్డాయని అధికారులు పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌కు సంబంధించిన వాట్సాప్ చాట్‌ల ద్వారా లంచం ఇవ్వడం, సూపర్‌వైజర్ భర్త సంస్థకు అనధికారిక ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఆధారాలు లభించాయన్నారు. ఒక అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మరియు ఐదుగురు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది అనధికారికంగా లేకపోవడం జరిగిందన్నారు. నాఖీలూ ద్వారా పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డులను తారుమారు చేయడంతో పాటు, 21 రోజుల పరిమితికి మించి 12 సహా 49 భవన నిర్మాణ అనుమతి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు .32 అనధికార నిర్మాణ కేసుల్లో 28 కేసుల్లో రెండవ నోటీసులు జారీ చేయకపోవడం లాంటి ఆరోపణలు ఉన్నాయన్నారు. ++5 అనధికార భవనాలకు ++3 అనుమతి యొక్క అక్రమ మంజూరు చేసినట్లు అధికారులు గుర్తించారు. క్రెడిట్‌ల మూలాన్ని పరిశీలించడానికి మరియు ఆరోపించిన అక్రమాలతో ఏదైనా సంబంధాన్ని నిర్ధారించడానికి సంబంధిత అధికారుల ఖాతాల బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను ధృవీకరించాలన్నారు సోదాల సమయంలో స్వాధీనం చేసుకున్న కార్యాలయ రికార్డులు, చట్టబద్ధమైన రిజిస్టర్‌లు, ఫైల్ నోట్స్, డిజిటల్ డేటా మరియు సంబంధిత పత్రాలను ధృవీకరిస్తున్నమ్మన్నారు సంబంధిత వారిపై అవసరమైన చర్యను సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి వివరణాత్మక నివేదిక పంపబడుతుందని వారు పేర్కొన్నారు

**సెల్ ఫోన్ నంబర్-1064**

**(టోల్ ఫ్రీ నంబర్):**




ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసిన సందర్భంలో, చట్టం ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ఏాజదీ యొక్క టోల్ ఫ్రీ నంబర్ అంటే 1064ను సంప్రదించాలని అభ్యర్థించారు. ఏాజదీ తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు (9440446106) ద్వారా కూడా సంప్రదించవచ్చు. కోడ్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శించబడుతుంది మరియు ప్రముఖ వ్యక్తులు తెలంగాణను సంప్రదించవచ్చు. బాధితుడు/ ఫిర్యాదు దారుడి పేరు మరియు వివరాలు రహస్యంగా ఉంచబడతాయని తెలిపారు .

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి హిందువుకు స్ఫూర్తిదాయకం

**- బీజేపీ నాయకులు నల్ల జై శంకర్ గౌడ్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఈ రోజు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాయత్రి నగర్, రాఘవేంద్ర కాలనీ, అయోధ్య నగర్, న్యూ ఎల్‌బీ నగర్, శ్రీరామ్ నగర్, సూరారం కాలనీ తదితర ప్రాంతాల్లో శివాజీ మహారాజ్ విగ్రహాలకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నల్ల జై శంకర్ గౌడ్ మరియు పులి బలరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, స్వాభిమానము, ధర్మ పరిరక్షణకు ప్రతీక. ఆయన చూపిన మార్గం ప్రతి హిందువుకు స్ఫూర్తిదాయకం. ఈ రోజున మనమందరం శివాజీ మహారాజ్ ఆదర్శాలను అనుసరించి, మన సంస్కృతి, సంప్రదాయాలు, ధర్మాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా నిలవాలి" అని అన్నారు. అదేవిధంగా, "హిందువుల ఐక్యతే మన బలం. విభేదాలను పక్కన పెట్టి, హిందూ సమాజం అంతా ఒక్కటిగా ముందుకు సాగినప్పుడే దేశం బలపడుతుంది. ప్రతి హిందూ బంధువు సమాజ హితానికి, దేశాభివృద్ధికి బాధ్యతగా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో దేశభక్తి, ధర్మ పరిరక్షణ భావనలు మరింత బలపడాలని, శివాజీ మహారాజ్ ఆశయాలు ప్రతి ఇంటికి చేరాలని వారు ఆకాంక్షించారు.



# వైభవంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**- భారీగా కొనసాగిన శోభ యాత్ర**

**తాండూరు, పిబ్రవరి 19 నీలగిరి వార్త:**

చత్రపతి శివాజీ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. గురువారం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాళికాదేవి ఆలయం నుంచి భారీ శోభాయాత్ర ప్రారంభించి శాంతి వినాయక్ చౌక్, ఇందిరాదౌక్ మీదుగా శివాజీ చౌక్ వరకు కొనసాగనుంది. ర్యాలీలో యువకులు శివాజీ మహారాజ్ కీ జై అంటూ నినాదాలు చేస్తూ సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్, పాండు, కౌన్సిలర్లు నాగారం మల్లేశం, దీపా నర్సిములు, హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, రజనీ ఆయా పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# విదేశీ పాలనకు ఎదురొడ్డి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించిన మహాయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

జీహెచ్ఎంసీ కొంపల్లి సర్కిల్ పరిధి పోచమ్మ బస్తీలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విదేశీ పాలనకు ఎదురొడ్డి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించిన మహాయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, ఎర్రోళ్ల లక్ష్మణ్, ఎండీ. ఖాదర్ (షన్ను), గోపి యాదవ్, అంకుష్, నిర్వాహకులు విష్ణుకాంత్, యశ్వంత్, నరసింహ, స్వామి, సుమంత్, బాలాజీ, ఉమేష్, రాజు, శివ, సంతోష్, అశోక్,శివాజీ, మైలారి, మాసన్న, ప్రకాష్, మహదేవ్, విలాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ సమగ్రత, సాంస్కృతిక విలువల పరిరక్షణ కోసం ఛత్రపతి శివాజీ చూపిన మార్గం చిరస్మరణీయం

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ - 2 లో శివాజీ వారియర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేశ సమగ్రత, సాంస్కృతిక విలువల పరిరక్షణ కోసం ఛత్రపతి శివాజీ చూపిన మార్గం చిరస్మరణీయమని, నేటి యువత దేశ సమగ్రతకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శివాజీ వారియర్స్ సభ్యులు, కార్పొరేటర్ కూన పారిజాత గౌరీష్ , పద్మా నగర్ ఫేజ్ - 2 కాలనీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, కాలనీ వాసులు, భాస్కర్ రాజు, మురళీ, నాయకులు కిషోర్ చారి, మధుకర్ రెడ్డి, కేజీ.గిరిధర్, పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, శ్రీధర్, రమేష్, కళ్లెం శ్రీనివాస్, జయం చారి, జలిగం రాకేష్, దుర్గయ్య, రాము యాదవ్, ఎషబోయిన రాజు, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కౌన్సిలర్ ఘనంగా సన్మానం చేసిన యోగ సభ్యులు

**తాండూరు, పిబ్రవరి 19 నీలగిరి వార్త:**

తాండూర్ మున్సిపల్ కౌన్సిలర్ బంటు వేణుగోపాల్ ని పతంజలి యోగ సమితి సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ బంటు వేణుగోపాల్ ని బుధవారం రాత్రి యోగ సమితి అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మన్ సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సలహా దారు శ్రీనివాస్, కోశాధికారి రమేష్ , విజయ్ కుమార్ యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిలర్ బంటు వేణు గోపాల్ ను సన్మానం చేస్తున్న యోగ సభ్యులు

# రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలి

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- పశుసంవర్ధక వైద్యులతో సమీక్ష సమావేశం**

**నీలగిరి వార్తా ప్రతినిధి షాద్ నగర్**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ నియోజక వర్గంలో పని చేస్తున్న వెటర్నరీ వైద్యులతో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. షాద్ నగర్ లో పోస్టింగ్ తీసుకొని డిప్యుటేషన్ పై ఇతర ప్రాంతాల్లో పని చేస్తున్న ఉద్యోగుల డిప్యుటేషన్ లను వెంటనే రద్దు చేయాలని జిల్లా వెటర్నరీ అధికారి శ్రీనివాస్ రావు ను ఆదేశించారు. నియోజక వర్గంలో ఖాళీగా ఉన్న 22 వెటర్నరీ అసిస్టెంట్ ఖాళీలను వెంటను భర్తీ చేయుటకు రాష్ట్ర మంత్రివర్యులు వాకాటి శ్రీహరి గారి దృష్టికి తీసుకెళ్తాను అని అన్నారు. అదేవిధంగా దశల వారీగా వెటర్నరీ బిల్డింగ్ ల మరమ్మత్తు చేస్తామని హామీ ఇచ్చారు.



# రైతు బజార్ ను అభివృద్ధి చేసి రైతులకు మేలుచేస్తాం

- వికారాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం. అనన్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు . గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ . ప్రతిక్ జైన్ అడిషనల్ కలెక్టర్ సుదీర్ తో కలిసి వికారాబాద్ రైతుబజర్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్బంగా అనన్య రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు... పురపాలక సంఘం వ్యవసాయ మార్కెట్ కమిటీ అనుసంధానంతో రైతుబజార్ అభివృద్ధి చేస్తామని తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సహాయ సహకారాలతో వికారాబాద్ మునిసిపల్ ను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు ....ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ.సుధాకర్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ , డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్..మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బహుజన చక్రవర్తి శివాజీ చరిత్ర వక్రీకరించడం సరైనది కాదు

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ 396 జయంతి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం వద్ద వారి భారీ చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఐ నాయకులు జోహార్లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ హాజరై మాట్లాడుతూ చత్రపతి శివాజీ కాలంలో అనేకమంది రాజులు ఉన్నప్పటికీ కేవలం శివాజీ గారిని నేడు దేశ ప్రజలందరూ కొనియాడడం వెనకాల శివాజీ గారి సంక్షేమం దాగి ఉన్నదని కానీ నేడు బిజెపి, ఆర్ ఎస్ ఎస్ శివాజీని హిందూ ప్రతినిధిగా కొలవడం వల్ల అసలు చరిత్ర మరుగున పడుతుందని కావున శివాజీ గారి చరిత్రను వాస్తవాలతో ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం నేడు బహుజనులకు అందరికీ ఉందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ ఒక బహుజన కులంలో పుట్టి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించి రాజుగా పట్టాభిషేకం చేయడానికి పూనుకుంటే నాటి బ్రాహ్మణులు ఒక శూద్రుడు రాజ్యాన్ని ఏళ్లడాన్ని సహించని వారు పట్టాభిషేకం చేయకుండా అడ్డుకున్నారని అట్టి పరిస్థితుల్లో కొలకత్తా నుండి వచ్చినటువంటి బ్రాహ్మణుడు తన ఖాళీ బొట్టనివేలుతో తిలకం దిద్ది పట్టాభిషేకం చేశాడని ఈ విధంగా నాడు బ్రాహ్మణ వర్గం శూద్రులను,బహుజనులను రాజులుగా నిరాకరించిందని అన్నారు. శివాజీ అన్ని మతాల వారిని సమానంగా చూసుకొని తన సైన్యంలో 30% ముస్లింలను నియమించుకొని సాయుధ గారాన్ని, అంగరక్షకులను ముస్లింలను నియమించుకుని పని చేశాడని అన్నారు. కానీ తన సొంత తల్లి తండ్రి వారి తరఫున ఉన్నటువంటి కులవర్గ సామంత రాజులు శివాజీకి వ్యతిరేకంగా పోరాటం చేశారని దీన్ని బట్టి ఆనాడు శివాజీని వ్యతిరేకి ంచింది సొంత మతస్తులు, కులస్తులే కానీ ముస్లింలు కాదని ఇటువంటి విషయాలను నేటి యువకులు తెలుసుకొని విద్వేషాన్ని తమ మెదడులో ఉంచుకోకుండా మతసామరస్య విలువను తెలుసుకోవాలని కోరారు. నాడు శివాజీ భూమి లేని రైతులకు భూమి పంచి రుణాలను ఇచ్చి ఆరు సంవత్సరాల వరకు ఎటువంటి పన్నులను విధించకుండా రైతు రాజ్యాన్ని నెలకొల్పితే శివాజీ వారసులుగా



చెప్పుకుంటున్నటువంటి బిజెపి రైతులకు రుణాలు ఇవ్వకుండా పన్నుల పైన పన్నులు పెంచుకుంటూ రైతు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని, శివాజీ తన రాజ్యంలో ఆడవారి పైన అకృత్యాలు చేసే వారి శిరస్సులను తీసివేస్తే నేడు ఆడవారి పైన అత్యాచారాలు చేసిన వారిని బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలకడం ఏ విధంగా వారు శివాజీ వారసులో చెప్పాల్సిందిగా ప్రశ్నించారు. శివాజీ చరిత్రను అందరూ చదివి ప్రజలకు తెలియజేస్తే బూర్జువా మతతత్వ రాజకీ యాలు భూస్థాపితమై సమసమాజాన్ని కోరుకునే కమ్యూనిజం గెలుస్తుందని అన్నారు. శివాజీని ఒక ప్రాంతానికి మతానికి కులానికి పరిమితం చేయకుండా ఈ దేశంలో క్షుద్ర బహుజన వర్గాల రాజుగా ప్రచారం చేసి ఏ బ్రాహ్మణులైతే రాజ్యాధికారాన్ని నిరాకరించారు ఆ బ్రాహ్మణ వర్గానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఏసురత్నం, ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్, మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, యువజన సమైక్య కార్యదర్శి వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు నరహరి రాహుల్ సంజీవ్ భాస్కర్ జర్నలిస్ట్ నాయకులు రామస్వామి తొండ వెంకట్ సిపిఐ నాయకులు శ్రీనివాస్ సహదేవరెడ్డి, సంజీవ్, చారి,చంద్రయ్య, నర్సింహ కుమారస్వామి, నరసయ్య,ఇమామ్, దస్తగిరి, కృష్ణ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**


చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కొంపల్లి(పోచమ్మ గడ్డ) లో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ మొఘలులను ఎదిరించి, పశ్చిమ భారతదేశంలో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడు మరియు మరాఠా సామ్రాజ్య నిర్మాతఅని, శివనేరి కోటలో జన్మించిన ఆయన గెరిల్లా యుద్ధతంత్రం, నావికాదళం, మరియు ధైర్యసాహసాలు నేటికీ ఆదర్శనీయమని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, భరత్, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు యశ్వంత్ కులకర్ణి, శివ, పూర్ణచందర్, బాలాజీ ప్రకాష్ మరియు భారీ సంఖ్యలో మహిళలు అభిమానులు పాల్గొన్నారు.



# బౌరంపేటలో బౌరంపేట ఇందిరమ్మ కాలనీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతివేడుకల్లో పాల్గొన్న దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బౌరంపేటలో బౌరంపేట ఇందిరమ్మ కాలనీ మరియు శంబిపూర్ గ్రామాలలో ఘనంగా శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహిం చడం అందులో పాల్గొన్న దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డిఈ సంద ర్భంగా.శంబిపూర్ గ్రామం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన బీజేపీ నాయ కులు క్యాసారం శ్రీనివాస్ యాదవ్, దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం అన్నప్రసాద విత రణ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్ర మశీ లో బౌరంపేట్ మాజీ ఎంపీటీసీ ఎస్ జంగారెడ్డి గారు బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి,దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, మురళి యాదవ్, ముఖ్య వక్త సందీప్ గారు ,బీ లక్ష్మారెడ్డి ఆర్ నరసింహ చారి, ధమ్మగారి సీతారాంరెడ్డి ఆకుల విజయ్ తురాయి భాను గౌడ్ ఆకుల యశ్వంత్ మేడ్చలం అతిస్ బాబు క్యాసారం గణేష్ క్యాసారం రాజు శ్రీనివాస్ రెడ్డి శ్రీపాల్ రెడ్డి, గొటికే శివకుమార్ గుడ్ల జగదీశ్వర్ అందే అశోక్ బాలకృష్ణ ప్రసాద్, తలారి శ్రీశైలం తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.శివాజీ మొదటి గురువు తన కన్నతల్లి మాతా జిజియా భాయి, నేర్పిన హిందూ చైతన్యశ్రీ హిందూ ధర్మాన్ని - సమాజాన్ని మట్టుపెట్టడానికి నలువైపుల నుండి ఒకవైపు నరరూప రాక్షసుడైన ఔరంగజేబు మరొకవైపు బహుమని



సుల్తానులు, బీజాపూర్ సుల్తానులు, గోల్కొండ నవాబు ప్రయత్నిస్తున్న రోజలలో హిందూ సమాజములో ఆత్మవిశ్వాసాన్ని నింపి విజయపథాన నడిపించి హైందవి సామ్రాజ్యాన్ని స్థాపించిన మరాఠా సామ్రాజ్య నిర్మాత, గెరిల్లా యుద్ధ తంత్రాల పితామహుడు, అఖండ భారతావని గర్వించదగ్గ మహావీరుడు- ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ప్రతి యువ కుడు శివాజీ ని స్ఫూర్తిగా తీసుకొని హిందూ సమాజాన్ని కాపాడడానికి ము ందుకు రావాలని కోరుకుంటున్నాను.

# బౌరంపేట లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

- శివాజీ సేన యూత్ సభ్యులు వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ 295 డివిజన్ లో ఈరోజు చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా చత్రపతి శివాజీ సేన సమితి సభ్యులు వారు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించి బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ఒక దర్శనికుడు, యోధుడు-రాజు మరియు మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, హిందువి స్వరాజ్యం స్థాపించినందుకు ప్రసిద్ధి చెందాడు. తన ధైర్యం అద్భుతమైన గేరెల్లా వ్యూహాలు మరియు లౌకిక పరిపాలనకు ప్రసిద్ధి చెందిన ఆయన తన ప్రజలను రక్షించడానికి శక్తివంతమైన మొగల్ ఆదిల్ షాహి మరియు నిజాంశాయి రాజా వంశాలను ధిక్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, మురళి యాదవ్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, యువ నాయకులు విష్ణు యాదవ్, మరియు చత్రపతి శివాజీ సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నంబర్ ప్లేట్లు లేకుండా లేదా తప్పుడు నంబర్ ప్లేట్లతో వాహనాలు నడపడం చట్టవిరుద్ధం

- జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వి. నర్సింహా రావు
- ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్న జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ లు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగినది. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వి. నర్సింహా రావు ఆధ్వర్యంలో లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక డ్రైవ్ సందర్భంగా నంబర్ ప్లేట్లు లేకుండా సంచరిస్తున్న పలు ద్విచక్ర వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.మోటార్ వాహనాల చట్టం ప్రకారం నంబర్ ప్లేట్లు లేకుండా లేదా తప్పుడు నంబర్ ప్లేట్లతో వాహనాలు నడపడం చట్టవిరుద్ధం అని అన్నారు. వాహనదారులకు సరైన నంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని, నిబంధనలు పాటిం చాలని సూచనలు ఇవ్వడం జరిగిన దన్నారు.నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం వల్ల నేరాలు, ప్రమాదాల సందర్భాలలో వాహనాలను గుర్తించడం కష్టమవుతుంది. అందువల్ల ప్రతి వాహనదారుడు మోటార్ వాహనాల చట్టం ప్రకారం హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు (నూ?ా) తప్పనిసరిగా అమర్చు




కోవాలని సూచించారు.ట్రాఫిక్ నిబం ధనలు ఉల్లంఘించే వారిపై ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగు తాయని, వాహనదారులు చట్టాలను గౌరవించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# స్కూల్స్ స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) భవన నిర్మాణ పనులు వేగవంతంగ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల ఏం పి డి ఓ లతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో కంపౌండ్ వాల్ నిర్మాణ పనులు , పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి మహిళల సాధికారతకు తోడ్పడే స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) భవన నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగా లని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఊరుమన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో తరగతి గదులు, శౌచాల యాలు, తాగునీటి సదుపాయాలు, కాంపౌ ండ్ వాల్స్ వంటి మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని సురక్షితంగా ఉంచడం, అనధికార ప్రవేశాలను నిరోధిం చడం, విద్యార్థులకు సురక్షితమైన వాతావ రణం కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్మాణాలు చేపట్టాలని, అన్ని సౌకర్యాలు కలిపించడం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు, తల్లిదండ్రుల్లో విశ్వాసం మరింత బలపడుతుందని అన్నారు. అదేవిధంగా మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొం దించేందుకు స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక భవనాల నిర్మాణం చేపట్టబడిందని,ఈ భవనాలలో సమా వేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఆదాయో పాధి కార్యకలాపాలకు ఉపయోగ పడనున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల భాగస్వామ్యం మరింత



బలపడుతుందని, నిధులు మంజూరై మొదలు పెట్టని భవన నిర్మాణ పనులను ప్రారంబించాలని అన్నారు. అధికారుల సమన్వయంతో నిర్మాణ పనులు నిర్దిష్ట గడువులో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని , పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, పారదర్శకతతో అమలు చేయాలని అన్నారు.పనుల పురోగతి పై మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, జిల్లా విద్యా శాఖాదికారి రేణుకా దేవి, పంచాయతి రాజ్ ఇ ఇ ఉమేష్ కుమార్, అన్ని మండ లాల ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి చూసుకుంటా...!
- దేవరకొండ నియోజకవర్గం మా కుటుంబం - ప్రజలు సంతోషంగా ఉండలనేదే మా సంకల్పం...!!
- నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీ నూతన పాలకవర్గ బాధ్యతల స్వీకరణ సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ రోడ్ షో కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మరియు కుటుంబ సమేతంగా పాల్గొని, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులకు పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం గెలుపుగా మారిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ విజయం కార్యకర్తల అంకితభావం, నాయకత్వం, ప్రజా దైవ మద్దతు వల్లే సాధ్యమైందని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని నాయకులకు సూచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. దేవరకొండ మున్సిపల్ లో ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన దేవరకొండ ప్రజలకు ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ విజయం వేలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని, పార్టీ పట్ల వారికి ఉన్న అపారమైన అభిమానానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి



కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్న ఎమ్మెల్యే , రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ భవిష్యత్తులో దేవరకొండ మున్సిపాలిటీనీ మరింత అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిసిసి పున్న కైలాస్ నేత వైస్ చైర్మన్ జువేరా తబుసం మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువ జన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్ల, కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగుంటపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా దిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో శంకర నేత్రాలయ (ఎం ఈ ఎస్ యు) హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉచిత కంటి పొర చికిత్స శిబిరం గురువారం ఘనంగా ప్రారంభమైంది. దివంగత గోలి నర్సింహారెడ్డి మరియు గోలి కిష్టమ్మల జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు గోలి బుచ్చిరెడ్డి (ఖూూ) మరియు డాక్టర్ కటూరి శోభారాణి (ఖూూ)

**ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ముఖ్య అంశాలు:**

పరీక్షల సమయం: ఫిబ్రవరి 19 (గురువారం) నుండి ఫిబ్రవరి 25 (బుధవారం) వరకు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించబడతాయి.ఆపరేషన్లు: పరీక్షల్లో కంటి శుక్లాలు (పొర) ఉన్నట్లు నిర్ధారణ అయిన వారికి ఫిబ్రవరి 23 నుండి ఫిబ్రవరి 27 వరకు అత్యాధునిక 'కంటి ఆపరేషన్ వాహనం'లో ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తారు.వేదిక: గోలి బుచ్చిరెడ్డి నిలయం, ఎర్రగుంటపల్లి గ్రామం, దిండి మండలం.ఈ శిబిరాన్ని గ్రాస్తులు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఇతర వివరాల కోసం 9100808503, 8106549911, 9676555841 నంబర్లను సంప్రదించవచ్చు.



# రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంది

- తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఇటీవల నిర్వహించిన పట్టణ పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా అద్భుతమైన విజయాన్ని సాధించిందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగగా దాదాపు 95కి పైగా మున్సిపాలిటీలు మరియు 6 కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ప్రజలు పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచినట్లు స్పష్టమైందన్నారు. ఈ విజయానికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వమని తెలిపారు. ప్రజా పాలనను పారదర్శకంగా అమలు చేస్తూ, ఆరు గ్యారెంటీలు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందిందన్నారు. గతంలో పీసీసీ అధ్యక్షునిగా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా సమర్థవంతమైన పరిపాలన అందిస్తున్నారని అభినం దించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 31 వార్డుల్లో ఘనవిజయం సాధించిందని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ రెబల్స్‌గా గెలిచిన నలుగురు స్వతంత్ర సభ్యులతో కలిపి దాదాపు 35 స్థానాల్లో కాంగ్రెస్ బలం నిలిచిందన్నారు. ఈ విజయానికి మంత్రి





ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపి రఘువీరా రెడ్డి , ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య సహా నాయకులందరూ ఐక్యంగా పనిచేయడం కారణమని పేర్కొన్నారు. గురువారం నాడు పటేల్ రమేష్ రెడ్డి లావణ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ ఎన్నికలలో పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా ఆధ్వర్యంలో పటేల్ రమేష్ రెడ్డి ని గజమాలతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మా నాయక్ సతీమణి మరణించడంతో ఆయన కుమార్తెల చదువుల కోసం పటేల్ రమేష్ రెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్ లు జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, పిల్లల భవాని రమేష్ నాయుడు, నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, ధరావత్ వెంకన్న నాయక్, ధర్మా నాయక్, వల్దాసు దేవేందర్, నిమ్మల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ గా పున్న శైలజ వెంకటేశ్వర్లు గురువారం మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరుకాగా తన కార్యాలయంలో పదవి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సహకారంతో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేపడుతానని తెలిపారు.

# బాల్య వివాహ ముక్త భారత్ ప్రచార రథం ప్రారంభోత్సవ

**( నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి )**

స్కోప్ స్వచ్ఛంద సంస్థ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి, బాలల హక్కుల పరిరక్షణ దిశగా ఒక కీలక ముందడుగు వేస్తూ "బాల్య వివాహ ముక్త భారత్ ప్రచార రథం" ప్రారంభోత్సవం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సమాజంలో బాల్య వివాహాలపై అవగాహన పెంపొందించడం, బాలికల విద్య మరియు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం, చట్టపరమైన చర్యలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం లక్ష్యంగా నిర్వహించబడుతోంది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ప్రచార రథం ద్వారా గ్రామాలు, మండలాలు, పాఠశాలలు, కాలేజీలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. బాల్య వివాహాల నిషేధానికి సంబంధించిన చట్టాల గురించి ప్రజలకు వివరించబడుతుంది. అలాగే, బాల్య వివాహాల సమాచారాన్ని తెలియజేయడానికి ఉపయోగపడే చైల్డ్ హెల్ప్‌లైన్ సేవల గురించి కూడా విస్తృత ప్రచారం చేయబడుతుంది.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ, విద్యాశాఖ, కార్మిక శాఖ, జిల్లా



బాలల పరిరక్షణ యూనిట్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. సమాజంలో బాల్య వివాహాలపై అవగాహన పెంపొందించి, ప్రతి బాలికకు విద్య, ఆరోగ్యం మరియు సురక్షిత బాల్యాన్ని అందించాలనే సంకల్పంతో ఈ ప్రచార యాత్ర కొనసాగనుంది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు , బాలరక్ష భవన్ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి , స్కోప్ కోఆర్డినేటర్ సోమ నరసయ్య ,సిడబ్ల్యూ సి మెంబర్ శివరాజ్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ దశరథ, హబ్ కో ఆర్డినేటర్ హర్ష, సీనియర్ సెక్రటరీ సోమేశ్ కుమార్, స్కోప్ సంస్థ ప్రతినిధులు నరసింహారాజు, అశ్విని, వెంకటేష్ , బాల రక్ష పాల్గొన్నారు.

# దేవరకొండ డిపోలో ప్రగతి చక్రం పురస్కారాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు "ప్రగతి చక్రం పురస్కారాలు" డిపో మేనేజర్ విజయకుమారి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రయాణికుల పట్ల మర్యాద, అంకితభావంతో ఓపిక, సహనంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, పురస్కారాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. ఇకముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి డిపోకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. డిపోలో పనిచేస్తున్న అందరి సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, వెల్ఫేర్ ఫోర్డ్ మెంబర్స్ పాపరాజు, సమద్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# మొక్కు చెల్లించుకున్న 5 వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవ్య నాయక్ కుటుంబం

- మొక్కులు చెల్లించుకొని దేవాలయ నిర్మాణానికి పదివేల 16 రూపాయలు విరాళం

**దేవరకొండ నీలగిరి వార్త**

మాల్గడ్డ ముత్యాలమ్మ తల్లి దీవెనలు వార్డు ప్రజలతో పాటు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని ఐదో వార్డ్ కౌన్సిలర్ శ్రీకన్య సేవ్య నాయక్ అన్నారు. దేవరకొండ పరిధిలోని 5వ వార్డు మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించి, మొదటి సారిగా అమ్మవారి మొక్కును వినమ్రతతో చెల్లించుకోవడం జరిగింది .ఆయన కోరుకున్న నెరవేర్చిన మాల్గడ్డ ముత్యాలమ్మ సేవకుడిగా కొనసాగుతానని భక్తి విశ్వాసాలకు పాత్రధారుడిగా ఉంటానని ఆమె అన్నారు. వారి అచంచల భక్తి, విశ్వాసాలకు నిదర్శనం.అంతేకాక దేవాలయం నిర్మాణ అభివృద్ధి నిమిత్తం ₹10,016 విరాళం అందించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వారి దాతృత్వ గుణానికి ప్రతీక. భక్తి ఉంటే భగవంతుడు దగ్గరగా సేవ చేస్తే సమాజం మనస్సులో చిరస్థాయిగా నిలుస్తారని తెలిపారు. ఆ తల్లికి దేవాలయంలో ఆమె ఇచ్చిన మాటను వారు సార్థకం చేశారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు పెద్ద మనసుతో వారిని



సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన మర్రి చెట్టు తండా సర్పంచ్ నేనావత్ గీత జైలాల్ ని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కుల బాంధవులకు కృతజ్ఞతలు

- పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు పదవీ బాధ్యత ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేసిన పద్మశాలి కుల బాంధవులకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గురువారం తెలిపారు.దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 20 ఏళ్లు తరువాత వచ్చిన అవకాశం పట్ల పట్టణ పద్మశాలి మహిళా సంఘం, పట్టణ పద్మశాలి యువజన, సంఘం పోప సంఘం, నాయకులు భారీ ఎత్తున తరలి రావడం పట్ల ఆయన మరొకసారి కృతజ్ఞతలు తెలియజేశారు .

# నేడు జరిగే మునగాల గ్రామపంచాయతీ గ్రామసభను జయప్రదం చేయండి

- గ్రామపంచాయతీ కార్యదర్శి టి చంద్రశేఖర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 19**

మునగాల:మండలకేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు గ్రామపంచాయతీ పాలకవర్గసభ్యులు, సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, అధ్యక్షతన,గ్రామసభను నిర్వహించడం జరుగుతుంది, ఇట్టి గ్రామసభకు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి స్టాండింగ్ కమిటీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు,అన్నిప్రభుత్వశాఖలు సిబ్బంది,మహిళాసమాఖ్య అధ్యక్షురాలు,సంఘాలసభ్యులు, యువజనసంఘాలసభ్యులు, (వి డబ్ల్యూ ఎస్) కమిటీసభ్యులు మరియు గ్రామ పెద్దలు,అందరూ పాల్గొనాలనితెలియజేస్తున్నాము, శుక్రవారం ఉదయం 9:00 గంటలకు స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామసభ,ప్రభుత్వఆదేశానుసారం నిర్వహించడంజరుగుతుందని, గ్రామపంచాయతీకార్యదర్శి టి చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎజెండా అంశాలు: 1)మహాత్మా గాంధీ జాతీయఉపాధిపథకం పై అవగాహన కల్పించడం,2) తేదీ01.04.2024 నుండి03.03.2025 వరకు 16వ విడత(2024 = 2025) సామాజిక తనిఖీ బృందం వారు గుర్తించిన అంశాలు,3) ఉపాధిహామీపై ఫిర్యాదుల సేకరణ గురించి. పైన తెలిపిన అంశాలపై గ్రామసభనిర్వహించడం జరుగుతుందని,గ్రామపంచాయతీ కార్యదర్శి టి చంద్రశేఖర్, పేపర్ ప్రకటనలో తెలిపారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిలో ఒక్కరికి 7 రోజుల జైలు శిక్ష మరియు జరిమానా

- ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు తనిఖీలు

- పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురిలో ఒక్కరికి ఏడు (07) రోజుల జైలు శిక్ష, జరిమానా మరియు మరో ఇద్దరికి జరిమానా సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ముగ్గురిని గురువారం నాడు 19-02-2026 కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి ఏడు (07) రోజుల జైలు శిక్ష మరియు రూ. 2,500/- జరిమానా మరియు మరో ఇద్దరికి రూ. 1,500/- జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గోపు రజిత తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.




## తాజ్ పూర్ లో ప్రత్యేక హెల్త్ క్యాంప్

**( నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి )**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపడుతున్న యాక్టివ్ కేస్ ఫైండింగ్స్ కార్యక్రమం కింద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇటీవల డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గారు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నోడల్ అధికారి డీటీసీఓ డాక్టర్ వంశీకృష్ణ హాజరై గ్రామ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. క్యాంప్‌లో భాగంగా గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యంగా క్షయ, జ్వరాలు, రక్తపోటు, షుగర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడమే ఈ ఏసీఎఫ్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించిన వైద్య బృందానికి మరియు సహకరించిన గ్రామ పంచాయతీ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.




## భువనగిరిలో ఘనంగా ఛత్రపతి శివజి మహారాజ్ జయంతి. వేడుకలు. భారీ ర్యాలీ

**( నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి )**

హిందూ వాహిని యాదాద్రి భువనగిరి జిల్లా, పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క జయంతి పురస్కరించుకొని శోభాయాత్ర స్థానిక హనుమాన్ వాడ నుండి ప్రారంభం అయ్యి భువనగిరి పుర వీధుల్లో తిరుగుతూ నల్లగొండ చౌరస్తా శివాజీ విగ్రహం వరకు శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ యొక్క శోభాయాత్రకు ముఖ్య వక్త గా హిందూ వాహిని తెలంగాణ ప్రాంత కమిటీ సభ్యులు హయత్నగర్ శ్రీనివాస్ ముఖ్య అతిథి గా భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు కడారి శివ యాదవ్, పట్టణ అధ్యక్షులు ఉదరి రాంరాజ్, బెల్లంకొండ చందు, రామగోని భాను, కందారి శ్రీధర్, పంచేదుల్ల భరత్, రావుల మహేష్, ఉడుతల భరత్, పవన్, ప్రణీత్, సాయి గణేష్, మరియు వివిధ క్షేత్ర కార్యకర్తలు మరియు వివిధ పార్టీల నాయకులు, పురప్రముకులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించి అధిక లాభాలు ఆర్జించేందుకు బత్తాయి సాగులో మెలకువలు

నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించి బత్తాయి సాగు ద్వారా అధిక లాభాలు ఆర్జించేందుకు బత్తాయి సాగులో మెలకువలు, మార్కెటింగ్ విధివిధానాలు, అధ్యయనాలు క్షేత్రస్థాయి సందర్శనలు చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర అన్నారు. గురువారం జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతుల తో నాబార్డు సహకారంతో ఏర్పాటు చేయనున్న రైతు ఉత్పాదక సంస్థల పై ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా బత్తాయి సాగుకు ఒకప్పుడు మంచి పేరు పొందిందని, అయితే కాలానుగుణంగా వివిధ కారణాలవల్ల జిల్లాలో బత్తాయి సాగు పడిపోయిందని అన్నారు. ఇందుకు గల కారణాలను తెలుసుకోవడమే కాకుండా బత్తాయి మార్కెటింగ్ విధానాలు ఎలా ముందుకు తీసుకువెళ్లాలో చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. బత్తాయి ద్వారా మంచి దిగుబడులు సాధించి అధిక లాభాలు పొందుతున్న రైతుల క్షేత్రాలను సందర్శించాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతేకాక బత్తాయిలో మంచి దిగుబడులు పొందే రైతుల సహకారం తీసుకోవాలని సూచించారు. ముందుగా జిల్లాలోని బత్తాయి రైతులందరూ భూసార పరీక్షలను చేయించుకోవాలని చెప్పారు. బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి సంఘటితంగా రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా మార్కెటింగ్ అలాగే లాభాలు పొందేందుకు నాబార్డు సహకారం అందించేందుకు ముందుకు రావడంతో రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేసుకొని వాటిని సమర్థవంతంగా నిర్వహించు కోవాలని కోరారు. మండలాలలో రైతులు సంఘటితంగా ముందుకు వస్తే ఎఫ్ పి ఓ ఏర్పాటుకు నాబార్డు పరిశీలిస్తుందన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 2011 లో లక్ష పైగా ఎకరాలలో బత్తాయి పంటలు సాగయ్యాయని, ఇప్పుడది 41,000 ఎకరాలకు పడిపోయిందని, మార్కెట్ సమస్యలు, దళారీల బెడద, తదితర కారణాలవల్ల బత్తాయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అయితే మార్కెట్ సమస్యను తొలగించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఉద్యాన పరిశోధనలో భాగంగా భవిష్యత్తులో బత్తాయికి ఎదురయ్యే సమస్యలపై కూడా సైంటిస్టులు దృష్టి సారించాలని, బత్తాయి లో ఉత్తమ నిర్వహణ ఫలితాల పై రైతులకు శిక్షణ ఇవ్వాలని, విచక్షణారహితంగా పురుగు మందులు వాడకుండా అధిక దిగుబడులు సాధిస్తున్న రైతులతో ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేయించి శిక్షణ ఇప్పించాలని, ఎప్పటికప్పుడు బత్తాయి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని సమిష్టిగా బత్తాయి సాగులో ఎదురయ్యే సమస్యలు ఎదుర్కునేందుకు లాభాలు అర్జించేందుకు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేయడం, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని, అన్నారు. జిల్లాలో బత్తాయి రైతుల సమస్యలపై పూర్తిస్థాయిలో విపులణాత్మక నివేదిక రూపొందించాల్సిందని తెలిపారు. కొండమల్లేపల్లి లోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించాలని, అలాగే ఇతర సమస్యలను



పరిష్కరించి రైతులకు ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని బత్తాయి రైతులకు సరైన మొక్కలు లేకపోవడం, మొక్కలకు అందించే ఎరువులు సరిగా వాడకపోవడం, పంట అమ్ముకోవడంలో ఇబ్బంది వాటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. రైతులు సంఘటితంగా రైతు ఉత్పత్తి సంస్థగా ఏర్పడితే దానికి లైసెన్స్ వస్తుందని, అలాగే సేంద్రీయ వ్యవసాయం వల్ల లాభాలు వస్తాయని రైతులు సేంద్రియ వ్యవసాయం, జీవ ఎరువులను వినియోగించాలని అన్నారు . జిల్లాలో బత్తాయి తోటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామని బత్తాయిలో అభ్యుదయ రైతులను గుర్తించి ఇతర రైతులకు శిక్షణ ఇప్పించాలని అన్నారు. రాష్ట్రంలో ఎం ఐ డి హెచ్ పథకం కింద రెండు సంవత్సరాల నుండి ఉద్యాన రైతులకు సహకారం అందిస్తున్నామని, ఈ సంవత్సరం 145 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామని తెలిపారు. బత్తాయిలో గ్రేడింగ్ పద్ధతి పాటించాలని, బత్తాయి రైతులు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేసుకోవడంలో ఉద్యాన శాఖ తరపున సహకరిస్తామని తెలిపారు. భవిష్యత్తులో వినియోగదారులు రైతుల వద్దకే వచ్చి ఉద్యాన పంటలు కొనే విధంగా టీజీ ఆర్గానిక్ పోర్టల్ ను ఏర్పాటు చేయనున్నామని దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులందరూ సేంద్రియ వ్యవసాయానికి మల్లాల్సిన అవసరం ఉందని, దీని ద్వారా భవిష్యత్తులో బత్తాయి సాగు పెరుగుతుందన్నారు. ఆర్గానిక్ ఫర్టిలైజింగ్ సర్టిఫికేషన్ డైరెక్టర్ కిరణ్ కుమార్, నాబార్డ్ సిజిఎం గణపతి, ప్రొఫెసర్ ఆరీఫ్ ఖాన్, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా బత్తాయి రైతులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పద్మా రెడ్డి, వాసుదేవ రెడ్డి తదితరులు మాట్లాడుతూ బత్తాయి అమ్ముకోవడానికి ఉన్న సమస్యలను తొలగించాలని, మార్కెట్లో స్వేచ్ఛగా బత్తాయి అమ్ముకునేలా చూడాలని, బత్తాయికి ప్రత్యేకంగా సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా అధికారులను ఏర్పాటు చేయాలని కోరారు. నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు రాజా గౌడ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, ఉద్యాన శాఖ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కొండమల్లేపల్లి ఎంపీడీవో స్వర్ణలత, తాసిల్దార్ నరేందర్, మండల వ్యవసాయ అధికారి జానకిరామ్ ఏ పీ ఓ రామచంద్రనాయక్, వ్యవసాయ అధికారులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసిన మునగాల పోలీస్

- ఉత్తరప్రదేశ్, వెస్ట్ బెంగాల్, ఉత్తరాఖండ్ చెందిన నిందితులు.

- మూడు లక్షల 60 వేల విలువగల ఆరు బ్యాటరీలు, ఒక కారు స్వాధీనం.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 19**

మునగాల: మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం మండల పరిధిలోని జాతీయ రహదారి 65 పై మొద్దులచెరువు స్టేజి వద్ద, వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసు వారిని గమనించి ఒక కారు లో ఉన్న వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసివారిని అదుపులోకి తీసుకోవడంజరిగింది. కారుతనిఖీచేయగా అందులో సెల్ ఫోన్ టవర్ల కు చెందిన బ్యాటరీలను గుర్తించి విచారించడం జరిగింది. విచారణలో భాగంగా నలుగురు నిందితులు సెల్ఫోన్ టవర్లను లక్ష్యంగా చేసుకొని బ్యాటరీలు దొంగతనం చేస్తు న్నట్లు ఒప్పుకున్నారు. వారినుండి ఆరు బ్యాటరీలను ఒక కారును స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడంజరిగింది, అని ఎస్సై బి ప్రవీణ్ తెలిపారు. వీరిని విచారించగా వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన తబరక్ హుస్సేన్, ఉత్తరాఖండ్ చెందిన అహ్మద్ సుఫియాన్, ఉత్తరప్రదేశ్ కు చెందిన రైసుద్దీన్, సులేమాన్ లుగా గుర్తించారు. వీరు సెల్ఫోన్ టవర్ల నందు బ్యాటరీ పనులు చేసే సమయంలో పరిచయమైనట్లు గుర్తించడం జరిగిందని, ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. నిందితులుజలసాలకు అలవాటు పడి, ఎలాగైనా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుని దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని




సెల్ఫోన్ టవర్ నందు బ్యాటరీ పనిచేసిన అనుభవం ఉండటంతో సెల్ఫోన్ టవర్ బ్యాటరీలు దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. వికారాబాద్ జిల్లా, గద్వాల జిల్లాలలో ఐదుచోట్ల ఇలాంటి దొంగతనాలకు పాల్పడి అక్కడ దొంగిలించిన బ్యాటరీలను సికింద్రాబాద్ కు చెందిన అమిత్ కుమార్ అనే వ్యక్తి ద్వారా, ఈబ్యాటరీలను ఢిల్లీలో ఉన్న వ్యక్తికి అమ్ముతున్నట్లుగా ఒప్పుకున్నారు ఇలా అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ ఉన్నారు. అలాగే మునగాల మండల పరిధి జాతీయ రహదారి 65 పై గల ఇంద్రానగర్ వద్ద ఉన్న జియో సెల్ టవర్ నందు ఆరు బ్యాటరీలను దొంగలించినట్లు ఒప్పుకున్నారు, అని ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్ తెలిపినారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగినది తెలిపారు.

## దిల్ వాసఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి డ్రస్సులు పండ్లు పంపిణీ

- సేవే మా సంకల్పం=వాసా దిలీప్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 19**

మునగాల: మండలకేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ సిబ్బందికి శివాలయ కమిటీ చైర్మన్ వాసా శ్రీనివాసరావు కుమారుడు వాసా దిలీప్ దిల్ వాస ఫౌండేషన్ తరపున గురువారం పారిశుద్ధ కార్మికులకు డ్రెస్సులు మరియు పండ్లు పంపిణీ చేశారు, ఈసందర్భంగా వాసా శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న పంచాయతీ సిబ్బందిని గౌరవిస్తూ నిర్వహించిన కార్యక్రమం అందరిలోనూ ఆనందాన్ని నింపిందని, సేవే మార్గంలో మరిన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామని దిల్ వాసా ఫౌండేషన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వడివడిగా 5 వ ,వార్డు అభివృద్ధి పరుగులు పెట్టిస్తా

- ఆర్యవైశ్య స్మశాన వాటిక ఫైవ్ హెచ్పి మోటర్ కేబుల్ ఫీజులు ఏర్పాటు

- ఐదో వార్డ్ కౌన్సిలర్ శ్రీకన్య సేవ్య నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజల విశ్వాసం నమ్మకం భరోసాను వమ్ము చేయనని 5 వ, వార్డు ప్రజలకు ఇచ్చిన మాటకు ఆరు రోజుల వ్యవధిలోనే ప్రజా సమస్యలకు పరిష్కారదిశగా తన ప్రయాణం కొనసాగుతుందని ఐదవ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవ్య నాయక్ అన్నారు. గురువారం ఐదవ వార్డులోని ఆర్యవైశ్య స్మశాన వాటికలో ఫై హెచ్ పి మోటర్ కు నూతన విద్యుత్తు కేబుల్ ఫీజులు బిగించి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపారు . ఇటీవల ఫైవ్ హెచ్పి మోటర్ కేబుల్ దుండగులు దొంగలించినందున నూతన కేబుల్ ఫీజులు కనెక్షన్స్ ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన దృష్టికి వచ్చినవి కాకుండా వార్డు ప్రజలు దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు .



# ధైర్యసాహసి ఛత్రపతి శివాజీ : చావాకిరణ్

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో హిందూ సంఘాలు, హిందువుల ఆధ్వర్యంలో హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినం సందర్భంగా నేలకొండపల్లి మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది అనంతరం స్తానిక సెంటర్ లో ప్రసాద వితరణ చెయ్యడం ఈ సందర్భంగా చావకిరణ్ మాట్లాడుతు మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడు, పరిపాలకుడు ఛత్రపతి శివాజీ అని అన్నారు, ఆయన ఫిబ్రవరి 19, 1630న శివనేరి కోటలో జన్మించారని , ఛత్రపతి శివాజీ తల్లి జిజాబాయి, తండ్రి షాహాజీ భోంస్లేల మార్గదర్శకత్వంలో చిన్న వయస్సులోనే తోర్నా కోటను గెలిచి, గెరిల్లా యుద్ధతంత్రం ద్వారా మొఘల్, బీజాపూర్ సుల్తానులను ఎదిరించి స్వరాజ్యాన్ని నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని అన్నారు 1674 జూన్ 6న రాయఘడ్ కోటలో 'ఛత్రపతి'గా పట్టాభిషేకం చేసుకుని, స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని ప్రకటించారనీ,శివాజీ సామ్రాజ్యాన్ని ఎనిమిది మంది మంత్రుల మండలి అష్టప్రధాన్ ద్వారా పాలించారనీ చెప్పారు,మహిళల పట్ల గౌరవం, ఇతర మతాల పట్ల సహనం, సరైన పరిపాలనా వ్యవస్థ ఆయన ప్రత్యేకతనీ శివాజీ భారతీయ చరిత్రలో ధైర్యసాహసాలకు, స్వపరిపాలనకు, హిందూ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచారనీ అన్నారు, అంతేకాక భారతదేశ తీరప్రాంతాన్ని రక్షించడానికి బలమైన నౌకాదళాన్ని నిర్మించారనీ అందుకే ఆయనను 'భారత నౌకాదళ పితామహుడు' అని పిలుస్తారనీ అన్నారు, ఆయన దూరదృష్టి మరియు ధైర్యం నేటికీ ఎందరికో స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు,శివాజీ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారనీ,మత సహనం పాటించడమే కాకుండా మహిళల రక్షణకు, గౌరవానికి అత్యంత ప్రాముఖ్య తనిచ్చారనీ అన్నారు ఈ కార్యక్రమంలో హిందువులు నున్నా రవికుమార్, పాగర్తి సుధాకర్, మల్లేబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, సూరేపల్లి జ్ఞానరత్నం కొదమగండ్ల స్వామి దాస్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, తంగెళ్ల సతీష్, జెల్లా సురేష్, కట్టా అప్పారావు, తేజవత్ మల్లికార్జున్ ఎలిగేటి గిరి, కందరబోయిన వెంకటరమణ, అల్లి భూలక్ష్మి, రమాదేవి, మూడు రమేష్, ఉదయ్ నాగరాజు వీరు నాయక్, పుట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...



# జాతీయ చదరంగం పోటీలకు రంగసాయిపేట క్రీడాకారిణి కుమారి బోగోజు దేవిక ఎంపిక



- కొల్లూరి రుషి నందా ట్రస్ట్ ద్వారా దేవికకు సన్మానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఫిబ్రవరి 23 నుండి 28 వరకు విశాఖపట్నంలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చదరంగం పోటీలకు 42వ డివిజన్ రంగసాపేటకు ప్రాంతానికి చెందిన క్రీడాకారిణి బోగోజు శ్రావణ్ రాజశ్రీ దంపుతుల కుమార్తె కుమారి బోగోజు దేవిక ఎన్నికైన సందర్భంగా రంగసాయిపేట ప్రముఖ సామాజికవేత్త బిజెపి రాష్ట్ర నాయకులు కొల్లూరి యోగానంద ఆధ్వర్యంలో కొల్లూరి రుషి నంద ట్రస్టు ద్వారా చదరంగంలో సత్తా చాటిన కుమారి దేవికను ట్రస్ట్ చైర్మన్ కొల్లూరి యోగానంద శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొల్లూరి యోగానంద్ మాట్లాడుతూ కుమారి దేవిక ఇంకా మరి ఎన్నో శిఖరాలను అవరోధించి రంగసాయిపేట తోపాటు వరంగల్, తెలంగాణ రాష్ట్రశీ భారతదేశ ఖ్యాతిని తన ప్రతిభతో సత్తా చాటాలని కుమారి దేవిక తో పాటు దేవికకు శిక్షణ అందిస్తున్న గురువైన ఫిజికల్ డైరెక్టర్ గోగు నారాయణకు అభినందనలు తెలియజేశారు. బోగోజు దేవిక నివాసం ఉంటున్న సహచర కాంప్లెక్స్ మహిళలు దేవికను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో దేవిక తల్లిదండ్రులు బోగోజు శ్రావణ్ రాజశ్రీ తో పాటు కాంప్లెక్స్ నివాసముంటున్న సహచర మహిళలు మునినపెల్లి జమున, సిటీ సరితా, దండు చైతన్య, మంద శైలజ ఉడ్డనూరి రజిత తదితరులు పాల్గొన్నారు.



# గురువారం హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం లో

- సనాతన ధర్మ పరిరక్షకుడు హిందూ సామ్రాజ్య స్థాపకుడు హిందూ సామ్రాట్.
- శ్రీ శ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సనాతన ధర్మ పరిరక్షకుడు హిందూ సామ్రాజ్య స్థాపకుడు హిందూ సామ్రాట్ శ్రీ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహానీయునికి ఘన నివాళి అర్పించడం జరిగినది తెలంగాణ అర్చక సమాఖ్య తెలంగాణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయునికి ఘనమైన నివాళి అర్పించుతూ దీనికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నాకర్ శర్మ తెలంగాణ అర్చక సమాఖ్య అర్బన్ అధ్యక్షులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆకారపు కాశీ విశ్వేశ్వర దేవాలయ ప్రధాన అర్చకులు శివకుమార్ శర్మ శ్రీ దుర్గేశ్వర స్వామి దేవాలయ అర్చకులు కొత్తపల్లి నిఖిలేష్ శర్మ కాజీపేట ఫాతిమా నగర్ ఏరియా శ్రీరామాలయ దేవాలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహస్వామి మరియు శ్వేతార్క మూల గణపతి దేవాలయంలో వైష్ణవ ఆలయాల ప్రధానార్చకులు టం టం దయాకర్ స్వామి, టం టం వేణుగోపాలస్వామి లతో పాటు శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ అర్చకులు వరయోగ ప్రసాద్. వరయోగుల వెంకటేశ్వర్లు. గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణస్వామి లతోపాటు చాత్తాద శ్రీవైష్ణవ జిల్లా నాయకులు బట్టల బజార్ వాస్తవ్యులు జగన్ స్వామి స్థానిక గోవిందరాజుల గుట్ట వాస్తవ్యులు చెన్నూరి నటరాజ్ లతోపాటు పెద్ద ఎత్తున వివిధ దేవాలయాల నుండి అర్చకులు విచ్చేసి హన్మకొండ వేయి స్తంభాల దేవాలయం నందు పెద్ద ఎత్తున శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనమైన నివాళి అర్పించడం జరిగినదివర యోగుల శ్రీనివాస స్వామి శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు తెలంగాణ అర్చక సమాఖ్య అర్చక జేఏసీ వరంగల్ అర్బన్ అధ్యక్షులు తెలిపారు.



# వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా అమలు ఇంకెప్పుడు?

- జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు ముందే కూలీల ఖాతాలో డబ్బులు జమ చేయాలి.
- బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త


శాసనసభ ఎన్నికల ముందు వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ భరోసా పథకం అమలు చేస్తామని వాగ్దానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల రెండు నెలలు దాటిన అమలు చేయకుండా కూలీలకు తీరని అన్యాయం చేస్తున్నదని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు, ఉపాధి కూలీలకు సంవత్సరానికి రెండు విడతలుగా 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని నేరుగా వారి ఖాతాలో వేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి అమలులో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. ఈ పథకాన్ని రంగారెడ్డి ,మహబూబ్ నగర్ జిల్లాల్లో మాత్రమే నామమాత్రంగా కొందరికి మొదటి విడత డబ్బులు 6 వేలు మాత్రమే వేసి, రాష్ట్రవ్యాప్తంగా అమలు జరపకుండా వాయిదాల మీద వాయిదాలు వేస్తూ లక్షలాదిమంది వ్యవసాయ కూలీల జీవితాలతో చెలగాట మాడడం దుర్మార్గమన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారే వ్యవసాయ కూలీలుగా తమ జీవితాలను కొనసాగిస్తున్నారని, సరైన పనులు లేక చాలీచాలని కూలీతో తక్కువ ఆదాయాలతో దుర్భరంగా జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఉపాధి కార్మికులకు చేసిన వాగ్దానాన్ని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి 12 వేల చొప్పున రెండేళ్లకు24 వేల రూపాయలు వ్యవసాయ కూలీల ఖాతాలలో జమ చేయాలని, ఎన్నికల వాగ్దానం మేరకు మహిళలకు నెలకు రూ.2500, ఆసరా పెన్షన్ 4 వేలకు ,వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచాలని, అర్హులైన వారందరికీ నూతనంగా పింఛన్లు మంజూరు చేయాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. లేనిచో రానున్న ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానిక ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.



# మిర్చి నాణ్యతపై రైతులకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



మిర్చి సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఎనుమాముల మార్కెట్ యార్డ్లో మిర్చి రాబడులు, నాణ్యత, ధరల పరిస్థితిపై సమీక్ష నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రావు జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ , మార్కెట్ కమిటీ కార్యదర్శి ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ ప్రెసిడెంట్ రవీంద్రెడ్డి, వేద ప్రకాష్, వెల్ది సాంబయ్య, మార్కెట్ కార్యదర్శి మల్లేశం తో సమావేశమయ్యారు.ప్రస్తుతం మార్కెట్లో మంచి ధరలు నమోదవుతున్నప్పటికీ, తేమతో కూడిన మిర్చి తీసుకురావడం వల్ల రంగు మారి నాణ్యత తగ్గుతోందని పేర్కొన్నారు. దీంతో ఇతర రాష్ట్రాలు, విదేశీ వ్యాపారులు కొనుగోలుకు నిరాసక్తత చూపుతున్నారని తెలిపారు. రైతులు సరైన ధర కోల్పోకుండా నాణ్యతపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.మిర్చి సంచుల బరువు 49 కిలోలకు మించకుండా తీసుకురావాలని, అలా చేస్తే ఎగుమతి, కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు లభిస్తాయని వివరించారు. గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులకు సూచనలు:మార్కెట్కు సరుకు తరలించే ముందు ఇతర మార్కెట్లలో ధరలు తెలుసుకోవాలి.తేమ, చెత్త లేకుండా శుభ్రంగా ఆరబెట్టిన మిర్చినే అమ్మకానికి తీసుకురావాలి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఎనసుమాముల మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఆర్ట్స్ కళాశాల విద్యార్థి కోకో సమాఖ్య జాతీయ జట్టుకు ఎంపిక

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో బి.ఏ (హెచ్ఈపీ) మొదటి సంవత్సరం అభ్యసిస్తున్న జీ. దినేష్ జాతీయ స్థాయి కోకో జట్టుకు ఎంపిక కావడం గర్వకారణం. భారత కోకో సమాఖ్య తెలంగాణ రాష్ట్రం తరఫున ఆయనను జాతీయ జట్టుకు ఎంపిక చేసినట్లు ప్రకటించింది.17 ఫిబ్రవరి 2026 నుండి 9 మార్చి 2026 వరకు గుజరాత్ రాష్ట్ర రాజధాని గాంధీనగర్లో భారత క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ శిక్షణ శిబిరంలో దినేష్ పాల్గొననున్నాడు. దేశవ్యాప్తంగా ఎంపికైన ప్రతిభావంతులైన క్రీడాకారులతో కలిసి ఉన్నత స్థాయి సాధన చేయనున్నాడు.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యురాలు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి దినేష్ను అభినందిస్తూ, ఆర్ట్స్ కళాశాల విద్యార్థి జాతీయ జట్టుకు ఎంపిక కావడం మా సంస్థకు గౌరవప్రదమైన విషయం. దినేష్ క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఈ విజయానికి మూలం. భవిష్యత్తులో రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆశిస్తున్నాము" అని తెలిపారు.కళాశాల అధ్యాపకులు, డాక్టర్ ఏటి బిటి ప్రసాద్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ ప్రసాద్ క్రీడా విభాగం సిబ్బంది, సహ విద్యార్థులు దినేష్కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ శిక్షణ శిబిరంలో విశిష్ట ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# కొమ్మాల శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవముల జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన

- పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త


గురువారం హనుమకొండ భవాని నగర్ లోని క్యాంపు కార్యాలయం నందు గీసుగొండ మండలం కొమ్మాల శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవములు – జాతర పోస్టర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఫిబ్రవరి 23వ తేదీ నుండి మార్చ్ 9వ తేదీ వరకు జాతర నిర్వహించబడుతుందని తెలిపారు.అలాగే ఫిబ్రవరి 27వ తేదీ(శుక్రవారం) రాత్రి 10.00 గంటలకు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం జరుగుతుంది అన్నారు.



# వరంగల్ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక చీర సమర్పణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరంలోని ప్రసిద్ధ భద్రకాళి ఆలయంలో గురువారం భక్తి భావంతో భద్రకాళి అమ్మవారికి ప్రత్యేకంగా రూపొందించిన చీరను సమర్పించారు.వేదుమ ఫ్యాబ్రిక్స్ హౌస్ ఆధ్వర్యంలో అమ్మవారి రూపంతో కస్టమైజ్డ్ ఆర్ట్ డిజైన్తో రూపొందించిన ఈ చీరను ఆలయంలో సమర్పించడం జరిగింది. ఈ చీరపై హ్యాండ్ ఆర్ట్ రూపంలో అమ్మవారి ప్రతిరూపాన్ని అందంగా ప్రతిబింబించారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి అలంకరించారు. భక్తులు ఈ ప్రత్యేక సేవను ప్రశంసిస్తూ, సంప్రదాయం మరియు ఆధునిక కళల సమ్మేళనంగా అభివర్ణించారు.వేదుమ ఫ్యాబ్రిక్స్ హౌస్ సంస్థ యజమానులు ఒరుగంటి కార్తిక్, మోర రావళి ఈ సేవను భక్తి చిహ్నంగా సమర్పించినట్లు తెలిపారు.



# నేడు నీటి సరఫరా బంద్

- కే యు సి ఫిల్టర్ బెడ్ పరిధి ఎస్ డి ఎల్ సి లో పైప్ లైన్ కు కొనసాగుతున్న మరమత్తులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కే యు సి ఫిల్టర్ బెడ్ పరిధి ఎస్ డి ఎల్ సి లో ప్రధాన పైప్ లైన్ కు లీకేజీ మరమత్తులు పనులు కొనసాగుతున్న దృష్ట్యా నేడు(శుక్రవారం)హన్మకొండ నగర పరిధి లో నీటి సరఫరా ను నిలిపి వేస్తున్నట్లు బల్దియా ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ రావు నేడోక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భం గా హన్మకొండ నగర పరిధి ఆర్ టి ఓ ట్యాంక్, పబ్లిక్ గార్డెన్ ట్యాంక్ పరిధి లోని ప్రాంతాలైన పద్మాక్షి కాలనీ మచిలీ బజార్ కుమార్ పల్లి రెడ్డికాలనీ యాదవ నగర్ గుడి బండల్ కాకాజీ కాలనీ బాలసముద్రం రాయపుర రెడ్డి కాలనీ పెద్దమ్మ గడ్డ తదితర ప్రాంతాల్లో ఒక్క రోజు (శుక్రవారం)నీటి సరఫరా ను నిలిపి వేస్తున్నట్లు తెలిపిన ఎస్ఈ ఈ ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## ఆరేపల్లి నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ ప్రారంభవం

- చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ ప్రారంభించి అనంతరం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు ఇచ్చట ఆరేపల్లి సర్పంచ్ ఇటిక్యాల రాజు మరియు పాలక వర్గం సభ్యులు మండల పరిషత్ అధికారులు వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు మాజీ సర్పంచ్ మల్లేశం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## టీఎంసీ కుటుంబానికి పరిహారం చెక్కును అందించిన ఇంచార్జి కలెక్టర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి మరణించగా, బాధిత కుటుంబానికి స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి మంజూరైన పరిహారం చెక్కును ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి సిరిసిల్ల మున్సిపల్ లో పని చేశారు. అక్టోబర్ 2024లో మరణించారు. దీంతో స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి రూ.1,50,000 విలువైన పరిహారం చెక్కు మంజూరు కాగా, రాజమణి కుటుంబ సభ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ భూ కైలాస్ తదితరులు ఉన్నారు.



## దేశాయి బ్రదర్స్ బీడీ కంపెనీ టేకదారులు ఆధ్వర్యంలో 25వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణకు ఘనంగా సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 25 వ వార్డు మార్కండేయ కాలనీ లోని దేశాయి బ్రదర్స్ బీడీ కంపెనీ టేకదారులు ఆధ్యర్యంలో నూతనంగా ఎన్నికైన 25వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ (రాజు) ఘనంగా సన్మానించడం జరిగింది రాజు మాట్లాడుతూ నన్ను సన్మానించిన బీడి టేకదారుల అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## హైడ్రా కమిషనర్‌ను కలిసిన

- వరంగల్ దివ్యాంగులు
- స్వేచ్ఛ వికలాంగుల కమిటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన.
- హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పట్టణంలోని స్వేచ్ఛ వికలాంగుల కమిటీ ప్రతినిధులు అందులో కొంతమంది సరిగా నడవలేరు మరి కొంతమంది కనీసం నిల్చోలేరు. అయినా జీపు కట్టించుకుని వరంగల్ నుంచి హైదరాబాద్ వచ్చారు. నేరుగా హైడ్రా కార్యాలయానికి చేరుకున్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ని కలిసారు. మేమంతా మీ అభిమానులమని చెప్పారు. వరంగల్‌లో ప్రభుత్వ భూములతో పాటు కబ్జాల చెర నుంచి పేద, మధ్య తరగతి వారి ఇంటి స్థలాలు విడిపించిన తీరును గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్‌లో కూడా కబ్జాదారుల భరతం పడుతున్న తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఒక సాహసోపేత నిర్ణయం అయితే.. దానికి కమిషనర్‌గా మిమ్మలను నియమించడం మరింత అభినందించదగ్గ విషయమని కొనియాడారు. వరంగల్ పట్టణంతో పాటు.. రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా రావాలని కోరారు. అప్పుడే భూ కబ్జాలు ఆగుతాయన్నారు. చెరువులు, కాలువలు, రహదారులు, పార్కులు, ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను పరిరక్షించుకోవాలంటే రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా ఉండాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన కమిటీని కమిషనర్‌కు పరిచయం చేసుకున్నారు. కమిటీ రూపొందించిన



క్యాలెండర్‌ను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. స్వేచ్ఛ వికలాంగుల కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అసద్, ప్రధాన కార్యదర్శి తవుడి శెట్టి జ్యోతి, వైస్ ప్రెసిడెంట్ బొళ్లం చైతన్య, ట్రెజరర్ శర్ల శివతేజతో పాటు. పలువురు కమిటీ ప్రతినిధులు హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ ని కలిసిన వారిలో ఉన్నారు.

## ఆత్మకూర్ గ్రామం మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపిక

- సోలార్ వ్యవస్థ ప్రోత్సాహంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందంజ.- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోలార్ పవర్ వ్యవస్థ గ్రామ అభివృద్ధికి, పర్యావరణ రక్షణకు కీలక పాత్ర పోషిస్తుంది. ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసన సభ్యులు శ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆత్మకూర్ గ్రామం మోడల్ సోలార్ విలేజ్ గా ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ డీసీసీ అధ్యక్షులు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు సోలార్ ప్యానెల్స్‌ను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లా డుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సోలార్ వ్యవస్థను విస్తృతంగా ప్రోత్సహిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలను ఇంధన స్వయంసమృద్ధి నెట్-జీరో దిశగా తీసుకెళ్లే వినూత్న కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్ గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపిక చేయడం గర్వకారణమన్నారు. సోలార్ విద్యుత్ వినియోగం పెంపొందించి, విద్యుత్ ఖర్చులను తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుంది అన్నారు. సోలార్ పవర్



వ్యవస్థ ద్వార విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి అని, నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుంది అన్నారు. ప్రభుత్వ సబ్సిడీలు, దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనం పొందుతారని అన్నారు. అనంతరము ఆత్మకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశానికి హాజరైనారు. పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంఈవోలు, హెడ్ మాస్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డాక్టర్ సత్య శారద , జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు పాల్గొని 10వ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఫలితాల మెరుగుదలకు పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత హెడ్ మాస్టర్లను ఆదేశించారు.

ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి,లేనిచో క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశించారు. ఎఫ్ ఆర్ ఎస్ తప్పని సరి అన్నారు. ఫేస్ రికగ్నైజ్డ్ సిస్టమ్ రోజువారీగా నివేదికలు స్క్రూటినీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమయం అత్యంత కీలకమైనదని, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ తీసుకుని సబ్జెక్ట్ వారిగా ప్రత్యేక క్లాసులు నిర్వహించి ఈ విద్యా సంవత్సరం ఉత్తీర్ణత పెంచుటకు ప్రతి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాలు కృషి చేయాలి జిల్లా కలెక్టర్ సూచించారు. ఎస్.ఏ1, ఎస్.ఏ2 పరీక్షల్లో విద్యార్థుల ప్రజ్ఞను విశ్లేషించి, సబ్జెక్ట్ వారీగా వచ్చిన మార్కుల ఆధారంగా తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థులు విద్య పట్ల ఆసక్తి కలిగేలా బోధన అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 10 వ తరగతి చదువుతున్న నీ విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు మాత్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కలిపి 288 ఉన్నాయని, వీటిలో 9,492 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్ష రాయనున్నారు అని వారు తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల సమయం అత్యంత కీలకమని, ప్రణాళికల అమలు, పర్యవేక్షణ చర్యలు కచ్చితంగా తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి గారే కృష్ణమూర్తి, జిల్లా అకాడమిక్ మానిటింగ్ ఆఫీసర్ యు సృజన్ తేజ, ప్రభుత్వ పరీక్షల



అసిస్టెంట్ కమిషనర్ అరుణ ,జి సి డి ఓ ఫ్లోరెన్స్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ కే శ్రీనివాస్, విజయ్ కుమార్ , వేణుగోపాల్ , మండల విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పిఎం శ్రీ స్కూల్ సమీక్ష. జిల్లాలో 16 పీఎం శ్రీ స్కూల్స్ ఉండగా అందులోని పిల్లల సౌకర్యం స్పోర్ట్స్ తదితర అవసరాలకు ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ను ప్రణాళికబద్ధంగా ఖర్చు చేసి స్కూల్స్ ను ఆధునీకరించే విధంగా ఆకర్షణీయంగా ప్రభుత్వ పాఠశాలలు ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత స్కూల్ హెడ్మాస్టర్లను ఆదేశించారు. పిఎం శ్రీ స్కూల్స్ ఆధునికీకరణలో భాగంగా ఇంజనీరింగ్ వర్క్ పెండింగ్ ఉన్నట్లయితే ఉన్న నిధులను ఖర్చు చేసి పనులు పూర్తి చేయాలని టి డబ్ల్యూ ఈ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరుణ్ కుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి డిఆర్ఓ విజయలక్ష్మి, డిఎస్డివో భాగ్యలక్ష్మి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ అధికారి ఇజ్జగిరి తో పాటు పీఎం శ్రీ స్కూల్ హెడ్మాస్టర్ పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా డెయిరీ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరకాల ఇందిరా మహిళా డెయిరీ పనుల పురోగతిపై డీఆర్డీఏ, సహకార శాఖల అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ పరకాల ఇందిరా మహిళా డెయిరీ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు మరింత వేగవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల ఇందిరా మహిళా డెయిరీ పనుల పురోగతిపై డీఆర్డీఏ, సహకార శాఖల అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించిన పనుల పురోగతి, మహిళా సమాఖ్యకు ప్రభుత్వపరంగా అందించే సహాయ సహకారాలు, తదితర అంశాలపై డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి లు కలెక్టర్, ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు ఎలాంటి చర్యలు చేపట్టామో వాటి గురించిన సమగ్ర వివరాలు సిద్ధం చేయాలని డీఆర్డీవో మేన శ్రీను కు తెలియజేశారు. డెయిరీ కి సంబంధించిన సమగ్ర వివరాలు, ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిని గురించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. 25వేల లీటర్ల కెపాసిటి కలిగిన ప్రాసెసింగ్ ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేసేవిధంగా అధికారులు



ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో డెయిరీ అభివృద్ధి పనుల పురోగతిలో అధికారులు వేగం పెంచాలన్నారు. అందులో భాగంగా నడికూడలో ఏర్పాటు చేస్తున్న బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ (బీఎంసీయూ) నిర్మాణ పనులు వేగవంతంగా మార్చిలోగా పూర్తి చేయాన్నారు. దామెర రోడ్డు నుండి డెయిరీ ప్లాంట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసి చర్యలు చేపట్టాలని పీఆర్ ఈఈ ఆత్మారామ్ కు తెలియజేశారు. రోడ్డు పనులను త్వరగా మొదలుపెట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బీఎంసీయూల ఏర్పాటుకు కావాల్సిన మిషనరీ, క్యాన్లు, వెహికల్ హైరింగ్ కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీఆర్డీవో వెంకటేశ్వర్లు, డీపీఎం సరిత, ఏపీఎం దివాకర్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ధార్మిక విప్లవకారుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలు

- రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం ఘన నివాళులు అర్పిస్తూ
- పొలాస నరేందర్ ఇంచార్జ్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అణగారిన వర్గాల ఆత్మగౌరవం రైతుల శ్రేయస్సు కోసం ఆయన నిర్మించిన ' స్వరాజ్యం ' నేటి ఆధునిక ప్రజాస్వామ్యానికి పునాధని పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ మాట్లాడుతూ అన్నారు. రైతులను దోపిడీ చేసే దళారులను (జమీందార్లు)శివాజీ నిర్మూలించారని, రైతులకు ప్రయోజనం కలిగే విధంగా ప్రభుత్వ విధి విధానాలను రూపొందించి,పాలకులకు దుక్కి దున్నే వారికి అనుసంధానంగా నిలిచారని బీసీ నేత నరేందర్ అన్నారు.

రైతులకు,ఎరువులు,విత్తనాలు,క్రిమిసంహారక మందులు, పనిముట్లను, ఎద్దులను, రుణాలను అందించడమే కాకుండా,కరువు సమయంలో పన్నులను నిలిపివేసి, వ్యవసాయ ఉత్పత్తులు పెరిగే విధంగా కృషి చేయడంతో పాటు, వ్యవసాయ కార్మికులకు, రైతులను ఏకం చేసి భూస్వామ్య వ్యవస్థను వ్యతిరేకించి, సామాన్యుల రాజ్యాన్ని శివాజీ స్థాపించారని నరేందర్ అన్నారు.సుమారు 300 కోటలను నిర్మించి వాటిని రక్షణ కవచాలుగా మార్చారని, మొఘలుల ఆర్థిక మూలమైన సూరత్ నగరాన్ని రెండు సార్లు ముట్టడించి,ఆ సంపదను స్వరాజ్య నిర్మాణానికి ఉపయో గించారని,ఆయన పరిపాలన నిష్పాక్షికంగా న్యాయంగా ఉండేదని,సామాజిక పురోగ తిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని అర్థం చేసుకున్న శివాజీ అభ్యాసం, జ్ఞాన వ్యాప్తిని పట్టుదలతో,విద్యా సంస్థలను స్థాపించి ముందుకు తీసుకవెళ్లారని నరేందర్ అన్నారు.




# కామారెడ్డి విద్యాపరిరక్షణ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి కేంద్రంలోని టిపిటి ఎఫ్ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంనకు ముఖ్యఅథితి గా హాజరైన విద్యాపరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం రద్దుకొరకు, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యకు 20శాతం బడ్జెట్ కెటాయించాలని డిమాండ్ చేస్తూ, పాఠశాలల మూసివేత నిలుపదలకొరకు ,యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిని కాపాడుకొనుటకు ఉద్యమించాలని కోరారు.విద్యాపరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవులమాట్లాడుతూ ఉపాధ్యాయుల రేష్నలైసెషన్ విధానాన్ని ఖండిస్తున్నమ్మన్నారు టీపీటీఎఫ్ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ జిల్లాలో మూతబడిన బడులను రీఓపెన్ చేయుటకు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు పోవాలని, ఉద్యమాల్లో ప్రజలను మమేకం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కే శ్రీనివాస్, టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు టి హనుమన్లు, డి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ విజయరామరాజు, ఏపీపీఎస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ డిటిఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సీ ప్రభాకర్, విశ్రాంత ఉపాధ్యాయులు జి. కిషన్ గౌడ్, కె. రాంచంద్రం, ఎస్. అంజయ్య, ఇ. గంగా ప్రసాద్, విద్యార్థి సంఘాల నాయకుడు బి విట్టల్, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మి, సునీల్,కామారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాజకుమార్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




# మత్తు వద్దు - సురక్షిత ప్రయాణమే ముద్దు : జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి: మత్తులో డ్రైవింగ్.. జైలులో ల్యాండింగ్: ఒకరికి నెల రోజులు, ఐదుగురికి 15 రోజుల జైలు శిక్ష..మీ ఇంటికి చేరతారో.. జైలుకు వెళ్తారో మీరే తేల్చుకోండి-తాగి నడిపితే ఊచలు లెక్కపెట్టాల్సిందే.మత్తులో స్టీరింగ్ పడితే జైలుకే: రెండు నెలల్లో 1,176 కోర్టు శిక్షలు.. 222 మందికి జైలు శిక్ష.. ₹14.5 లక్షల జరిమానా విధింపు-జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర ఐపిఎస్ వెల్లడి.అది ఒక అందమైన సాయంత్రం.. స్నేహితులతో కలిసి చేసుకున్న చిన్న పార్టీ, కాస్త మద్యం. 'పర్వాలేదులే, కొద్ది దూరమే కదా' అనుకుంటూ స్టీరింగ్ పట్టిన ఆ వ్యక్తికి, తను ఎంతటి ప్రమాదకరమైన ప్రయాణం చేస్తున్నాడో అస్సలు ఊహించలేదు.కళ్ళకు మద్యం మత్తు కప్పేసింది, వాహనం అదుపు తప్పి భయంకరమైన శబ్దం.. తదుపరి అంతా నిశ్శబ్దమే! అక్కడ రోడ్డుపై పడి ఉన్నది కేవలం ఒక ప్రాణం మాత్రమే కాదు.. తన కొడుకు కోసం తలుపు వైపు ఎదురుచూస్తున్న ఒక తల్లి గుండె వేదన, భర్త కోసం వేచి ఉన్న భార్య ఆశలు,నాన్న వస్తే ఆడుకుందామనుకున్న ఒక చిన్నారి కలలు.మద్యం ఇచ్చిన క్షణికానందం, నిండు కుటుంబాలను నిట్టనిలువునా విషాదంలో ముంచేస్తున్నాయి.జిల్లాలో మద్యం సేవించి వాహనం నడ పడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేస్తున్నాయి. మద్యం సేవించి వాహనం నడిపేవారు స్వయంగా ప్రమాదాలకు గురై మృత్యువాత పడటమే కాకుండా,ఎదుటివారి ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.జిల్లా వ్యాప్తంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ, పట్టుబడిన వాహనదారులను కోర్టులో ప్రవేశపెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.ఈ క్రమంలో జనవరి మరియు ఫిబ్రవరి నెలల్లో నమోదైన కేసులను కోర్టుల ద్వారా వేగంగా పరిష్కరించడం జరిగింది. ఈ రెండు నెలల్లోనే జిల్లా వ్యాప్తంగా 1,176 మంది మత్తులో దొరికిపోయి కోర్టు మెట్లు ఎక్కారు. పోలీసులు వదిలించిన మత్తుకు వాహనదారులు ఏకంగా ₹14,87,000/- జరిమానా చెల్లించడమే కాకుండా తీవ్రతను బట్టి న్యాయమూర్తులు కఠిన శిక్షలను విధిస్తున్నారు.ముఖ్యంగా ఫిబ్రవరి నెలలో పట్టుబడిన వారిలో ఒక వ్యక్తికి ఏకంగా నెల రోజుల (30 రోజులు) జైలు శిక్ష పడగా, మరో ఐదుగురికి 15 రోజుల పాటు జైలు శిక్ష పడింది. మొత్తం రెండు నెలల్లో 222 మంది జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వచ్చింది. తాగి వాహనం నడిపితే జరిమానాలే కాదు, జైలు శిక్షలు కూడా అంత కఠినంగా ఉంటాయని ఈ తీర్పులు స్పష్టం చేస్తున్నాయి. "మత్తు వద్దు - సురక్షిత ప్రయాణమే ముద్దు" అని గుర్తుంచుకొని,ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించి తమ కుటుంబ సభ్యుల దగ్గరకు క్షేమంగా చేరాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.






# చత్రపతి శివాజీ రూపొందించిన బాటలో మతసామరస్యాన్ని కాపాడుకుందాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సిపీఎం ఆధ్వర్యంలో ఘనంగా బహుజనుల రాజు చత్రపతి శివాజీ జయంతి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని సిపిఎం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది దానిలో భాగంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ వీరోచిత పోరాటం చేశాడని అన్నారు ఆ పోరాటంలో శివాజీ కూడా కుల వివక్షకు గురయ్యాడని ఆయన పట్టాభిషేకానికి పీష్వా బ్రాహ్మణులు ముందుకు రాకపోవడంతో కలకత్తా నుండి గంగాభట్ అనే బ్రాహ్మణుని పిలిపించి శివాజీ ఉన్న బరువు గల బంగారం ఇస్తేనే పట్టాభిషేకం చేస్తామని అనడంతో బంగారం ఇచ్చిన కూడా కాలి బొటన వేలుతో తిలకం దిద్ది పట్టాభిషేకం చేశారని గుర్తు చేశారు. అంతటి శివాజీ మహారాజ్ నే వివక్షకు గురిచేసిన చరిత్ర పీష్వా బ్రాహ్మణులదని అన్నారు శివాజీ చేసిన పోరాటం అణచివేయబడ్డ ప్రజల కోసం, మరాఠా సామ్రాజ్య కోసం చేశారని కేవలం ఒక మతం కోసం కాదని అన్నారు ఆయన సైన్యంలో సర్వ సైన్యాధ్యక్షులుగా ముస్లింలను నియమించారని అది అందరూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు . శివాజీ పోరాటం రాజ్య స్థాపన లక్ష్యమే కానీ మత రాజ్యాన్ని స్థాపించడం కాదని అన్నారు. బహుజనుల ఆరాధ్య స్ఫూర్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకట్ గౌడ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు విట్టల్ ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్ నితిన్ సాయి నవీన్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# కోటగిరి శ్రీ వివేకానంద హై స్కూల్ లో శ్రీ రామకృష్ణ 191వ జన్మదిన వేడుకలు

**కోటగిరి, ఫిబ్రవరి 19, నీలగిరి వార్త ప్రతినిధి.**

శ్రీ రామకృష్ణ సేవా సమితి కోటగిరి మరియు శ్రీ వివేకానంద హై స్కూల్ వారి సౌజన్యంతో భగవాన్ శ్రీ రామకృష్ణ 191జన్మ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.


ఈ కార్యక్రమంలో భాగంగా కోటగిరి ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ మరియు అల్పాహారం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధు, మరియు డాక్టర్ సుప్రియ మేడం స్థానిక ఎండిఓ విష్ణు, రామకృష్ణ సేవాసమితి సభ్యులు మరియు గ్రామ పెద్దలు కొట్టం మనోహర్, కొల్లూరు రమేష్, వెలగా పెద్దన్న చౌదరి, తోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు

- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు
- బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల అయిలేశ్ యాదవ్ ఉత్తర్వులు జారీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాష్ట్ర స్థాయిలో బిసిల సామాజిక, రాజకీయ చైతన్యం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నందున చిలుక బాబు ను వారి సేవలను గుర్తించి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు గౌరవ ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు వారిని బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా నియమిస్తూ బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల అయిలేశ్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేయనైనది ఈ సందర్భంగా చిలుక బాబు మాట్లాడుతూ నాపై నమ్మకముతో నన్ను బి.సి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా నియమించినందులకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కి, బిసి. సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల అయిలేశ్ యాదవ్ కి మరియు బిసి సంక్షేమ సంఘం నాయకులు చిలుక పెంటయ్య చిలుక దేవదాస్ బిల్లా నరేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయిలో బిసిల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని బిసిలను సంఘటిత పరిచి చట్టసభల్లో బి.సి.లకు రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమిస్తామని తెలియజేశారు.


జాతీయ బి.సి. సంక్షేమ సంఘం
(రిజిష్టర్ నెం. 2187/92)
గొర్ల అయిలేశ్ యాదవ్
జాతీయ ప్రధాన కార్యదర్శి
సెల్: నెం. 9948153311
తేది: 19-02-2026

బి.సి. సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా చిలుక బాబు

నియామకపు ఉత్తర్వులు

చిరునామా:
చిలుక బాబు
సెల్: 9948419766

సామాజిక ఉద్యమాభివందనాలతో...
గొర్ల అయిలేశ్ యాదవ్
ప్రధాన కార్యదర్శి
బి.సి. సంక్షేమ సంఘం

# హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ కి పాలాభిషేకం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పాలతో అభిషేకం చేశారు అనంతరం భారత దేశానికీ వారు చేసిన సేవ హిందూ సామ్రాజ్య స్థాపనలో వారి పాత్ర గురించి తెలియజేశారు ప్రతి ఒక్క హిందువు ఆ మహనీయుని స్మరించుకోవాలని చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని జరుపుకోవాలని ఈ సందర్భంగా హరిహర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తెలియజేశారు.



# చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు

**కోటగిరి/ పోతంగల్ ఫిబ్రవరి 19, నీలగిరి వార్త ప్రతినిధి.**

భారతీయ వీరత్వానికి, పౌరుషానికి ప్రతీక అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కల్లూరు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.గ్రామ యువకులు మరియు పెద్దలు కలిసి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ నడిబొడ్డున కాషాయ జెండాను ఆవిష్కరించారు. 'జై శివాజీ.. జై భవాని' అనే నినాదాలతో కల్లూరు పురవీధులు మారుమోగాయి.జెండా ఆవిష్కరణ అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని శివాజీ మహారాజ్ చేసిన పోరాటాలను, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. హిందూ ధర్మ రక్షణలో శివాజీ చూపిన ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నూరి రాంరెడ్డి, విల్లేజ్ కమిటీ అధ్యక్షులు పాశం బాలకృష్ణ, గ్రామ పెద్దలు మక్కయ్య, మేత్రి చరణ్, శివాజీ యూత్ అధ్యక్షులు గొల్ల రాకేష్,చరణ్, మల్లేష్, గంగాధస్, విజయ్, విట్టల్, నిరడి సాయికుమార్,వెంకటేష్, గంగారాంహనుమాన్ మాలధారణ స్వాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# యాదవ చైతన్య వేదిక యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సలేంద్ర అనీల్ యాదవ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేశ్ యాదవ్ ఉత్తర్వులు జారీ రాష్ట్రంలో యాదవులు బిసి.ల సామాజిక, రాజకీయ చైతన్యం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నందున సలంద్ర అనిల్ కుమార్ యాదవ్ సేవలను గుర్తించి వారిని యాదవ చైతన్య వేదిక యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేశ్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేయనైనది. ఈ సందర్భంగా సలేంద్ర అనీల్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకముతో నన్ను యాదవ చైతన్య వేదిక యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి నందులకు యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేశ్ యాదవ్ కి, ఇందుకు సహకరించిన యాదవ చైతన్య వేదిక నాయకులు సంగ స్వామి యాదవ్, బొజ్జ మల్లేశ్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్రంలో యాదవ చైతన్య వేదికను బలోపేతం చేసి యాదవులు బిసిల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని బి.సి.లను సంఘటిత పరిచి చట్టసభల్లో బిసి.లకు రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమిస్తామని తెలియజేశారు.



యాదవ చైతన్య వేదిక
తెలంగాణ రాష్ట్రం (రి.నెం. 46/15)
గొర్ల అయిలేశ్ యాదవ్
రాష్ట్ర అధ్యక్షులు
సెల్: 9948153311

తేది: 19-02-2026

యాదవ చైతన్య వేదిక యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సలేంద్ర అనీల్ యాదవ్

నియామకపు ఉత్తర్వులు

శ్రీ సలేంద్ర అనీల్ యాదవ్ గారు రాష్ట్రంలో యాదవులు, బి.సి.ల సామాజిక, రాజకీయ చైతన్యం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నందున వారి సేవలను గుర్తించి వారిని యాదవ చైతన్య వేదిక యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేశ్ యాదవ్ గారు ఉత్తర్వులు జారీ చేయనైనది.

ఈ సందర్భంగా శ్రీ సలేంద్ర అనీల్ యాదవ్ గారు మాట్లాడుతూ నాపై నమ్మకముతో నన్ను యాదవ చైతన్య వేదిక యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందులకు యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేశ్ యాదవ్ గారికి, ఇందుకు సహకరించిన యాదవ చైతన్య వేదిక నాయకులు సంగ స్వామి యాదవ్, బొజ్జ మల్లేశ్ యాదవ్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్రంలో యాదవ చైతన్య వేదికను బలోపేతం చేసి యాదవులు, బి.సి.ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని బి.సి.లను సంఘటిత పరిచి చట్టసభల్లో బి.సి.లకు రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమిస్తామని తెలియజేశారు.

అడ్రస్:
శ్రీ సలేంద్ర అనీల్ యాదవ్
తండ్రి: సలేంద్ర మల్లేశ్ యాదవ్
గ్రా: అనంతపల్లి, మం: చందుర్తి
జిల్లా: రాజన్న సిరిసిల్ల, తెలంగాణ.
సెల్: 9550910272

సామాజిక ఉద్యమాభివందనాలతో...
గొర్ల అయిలేశ్ యాదవ్
రాష్ట్ర అధ్యక్షులు
యాదవ చైతన్య వేదిక
తెలంగాణ రాష్ట్రం.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 19 నీలగిరి వార్త :**





భారతదేశ చరిత్రలో మహావీరుడిగా చిరస్థాయిగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో పలు ప్రాంతాల్లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. యువత, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. 1630 ఫిబ్రవరి 19న జన్మించిన శివాజీ మహారాజ్, మరాఠా సామ్రాజ్య స్థాపకుడిగా భారత చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించారు. స్వరాజ్య స్థాపన లక్ష్యంగా మొఘల్ పాలనకు సవాల్ విసిరి ధైర్యసాహసాలతో పోరాడారు. తల్లి జిజాబాయి ప్రభావంతో చిన్ననాటి నుంచే ధర్మనిరతితో, దేశభక్తితో పెరిగి సమర్థ నాయకుడిగా అవతరించారు. 1674లో రాయగఢ్ కోటలో పట్టాభిషేకం జరుపుకుని హిందూ స్వరాజ్య స్థాపనకు శ్రీకారం చుట్టారు. 1680 ఏప్రిల్ 3న ఆయన పరమపదించారు. శివాజీ మహారాజ్ పరిపాలనలో న్యాయం, క్రమశిక్షణ, ప్రజా రక్షణకు ప్రధాన ప్రాధాన్యం ఇచ్చారు. సైనిక వ్యవస్థలో గెరిల్లా యుద్ధ విధానాలను అమలు చేసి శత్రువులకు చెక్ పెట్టారు. కోటల నిర్మాణం, సమర్థమైన పరిపాలనా విభాగాలు, ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి ప్రజల సంక్షేమాన్ని కాపాడారు. మహిళల గౌరవాన్ని కాపాడే విధానాలను కఠినంగా అమలు చేశారు. ఈ సందర్భంగా కట్కూరి సందీప్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. దేశ స్వాభిమానం, ధైర్యం, నిబద్ధత ప్రతి యువకుడు అలవరచుకోవాల్సిన లక్షణాలని తెలిపారు. శివాజీ మహారాజ్ చూపిన మార్గం

స ప వ ా జ

అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు శివాజీ మహారాజ్ జీవితం దేశభక్తికి ప్రతీకగా నిలిచిందని, ఆయన స్ఫూర్తి ప్రతి భారతీయుడిలో జాతీయ చైతన్యాన్ని నింపుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వేములవాడ లో 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు ముగింపు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- విజేతలకు బహుమతులను ప్రధాన చేశారు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న 08వ తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ ముగింపు పోటీలలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను ప్రధాన చేశారు సమావేశం లో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మరియు కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్ కొక్కుల బాలకృష్ణ తోట రాజు అధికారులు కాంగ్రెస్ నేతలు చంద్రగిరి శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.











# తాడ్వాయి మండలంలో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు,గ్రాా తాడ్వాయి స్కూల్ లో రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై గురువారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు (ఏఎంవిఐ) కృష్ణ తేజ, కె. ఉదయ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కృష్ణ తేజ ఏఎంవిఐ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. ప్రిన్సిపాల్ శ్రీమతి కళ్యాణి మాట్లాడుతు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# గత ప్రభుత్వాలను తలదన్నేలా అభివృద్ధి చేపట్టాలి

- మేయర్ ను కార్పోరేటర్లకు ఘన సన్మానం
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్

**కరీంనగర్: నీలగిరి వార్త :**

గత ప్రభుత్వాల తలాదన్నేలా కరీంనగర్ నగరపాలక సంస్థను అభివృద్ధి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కోరారు. గురువారం నూతనంగా ఎన్నికైన కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ను , 46వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్ ను , 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం.లక్ష్మి ప్రకాష్ ను వారిని శాలువా, తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో నిధులు మరలించారని అన్నారు. ఈ నూతన కార్యవర్గంలో నగరపాలక సంస్థ అభివృద్ధి దిశగా కొనసాగించాలని , బీసీ సంక్షేమ సంఘం భవనానికి రెండు ఎకరాల భూమిని కేటాయించాలని కోరాము అని అన్నారు. అన్ని డివిజన్ లో గెలుపొందిన కార్పొరేటర్లు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్ తో పాటు తీసి సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు..



# బొల్లారం మూలవాగులో ఇసుక క్వారీని నిలిపివేయాలి

- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామ మూలవాగులో ఇసుక తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూలవాగులో అనుమతులు ఇచ్చి ఇసుకను విచ్చలవిడిగా తరలించడం వల్ల వాగు పక్కనే ఉన్న తమ వ్యవసాయ భూములు కోతకు గురవుతున్నాయని, గ్రామానికి రక్షణగా ఉన్న గట్లు బలహీనపడి గండి పడే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇసుక తవ్వకాల వల్ల సమీపంలోని గృహాలు కూడా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. గతంలో ఈ సమస్యపై అప్పటి కలెక్టర్, ప్రస్తుత ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఇప్పటికీ ఇసుక తవ్వకాలు కొనసాగడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. బొల్లారం గ్రామ పరిధిలో ఇకపై ఎలాంటి ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వకూడదని, తమ ఊరి మనుగడను కాపాడాలని గ్రామస్తులు అధికారులను కోరారు.



# విద్యార్థులు ప్రయాణించే సౌకర్యాలపై ప్రత్యేక తనిఖీలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; నీలగిరి వార్త:**


జిల్లాలో ఆటో రిక్షాలు మరియు ఇతర వాహనాల ద్వారా ప్రయాణించే విద్యార్థుల భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని, జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా బాన్సువాడ, కామారెడ్డి, పాల్వంచ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పలు వాహనాలను గుర్తించారు. సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రఫీ, ఉదయ్, ఇర్షాద్, కృష్ణ తేజ సంబంధిత వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టారు. అదేవిధంగా, ఆటో అడ్డాల వద్ద డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితమైన మరియు అనుమతులున్న వాహనాలలోనే ప్రయాణిస్తున్నారా అన్న విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అలాగే రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ రవాణా శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.



# మేయర్ మహంకాళి స్వామికి తహసీల్దార్ ఘన సన్మానం..!!

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 19 :**

రామగుండం మున్సిపాలిటీకి నూతనంగా మేయర్‌గా ఎన్నికైన మహంకాళి స్వామిని అంతర్గాం తహసీల్దార్, పెద్దపల్లి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన మహంకాళి స్వామికి శుభాకాంక్షలు తెలియజేస్తూ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ, ఆయన నాయకత్వంలో మున్సిపాలిటీ వేగవంతమైన అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పరిపాలన కొనసాగించాలని సూచించారు. అధికారులు, కార్పొరేటర్లు పరస్పర సమన్వయంతో పని చేస్తేనే పట్టణ అభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా స్థానిక శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మార్గదర్శకత్వంలో రామగుండం అన్ని రంగాల్లో ముందంజ వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, పచ్చదనం, నీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా కోరారు.



# సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించడం లేదని నిరసిస్తూ సహకార సంఘ ఉద్యోగస్తులు నిరవాదిక రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. కొవ్వూరు పట్టణంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద బ్యాంకు పరిధిలోని సహకార సంఘం ఉద్యోగులు తమ డిమాండ్లు పరిష్కారం కోరుతూ నినాదాలు చేస్తూ సమ్మెను గురువారం కొనసాగించారు. ఈ సందర్భంగా దొమ్మేరు సొసైటీ కార్యదర్శి కరిబండి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర సహకార సంఘ ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపుమేరకు సహకార సంఘాల ఉద్యోగస్తులు రెండో రోజు సమ్మెలో పాల్గొన్నామని తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం సమ్మెను కొనసాగుతుందని ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు పెంచాలని జీవో నెంబర్ 36ని వెంటనే అమలు చేయాలని 2019 తర్వాత నియమించిన సిబ్బందిని పర్మినెంట్ చేయాలని 2019-24 వేతన సవరణ అమలు చేయాలని గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్టం ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలని డిఎల్ఎస్ఎస్ ద్వారా ఉద్యోగుల జీతాలు చెల్లించాలని సొసైటీ లాభనష్టాల సంబంధం లేకుండా సిబ్బందికి జీతాలు చెల్లించాలని అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఐదు లక్షల ఆరోగ్య బీమా కల్పించాలని సర్వీసులో మరణించిన ఉద్యోగులను ఆదుకోవడానికి



రు. 20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ. గత కొంతకాలంగా ప్రభుత్వానికి తమ సమస్యలు తెలియజేశాం కానీ ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించలేదని తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు చావా ప్రసాద్, అమజాల నాగేశ్వరరావు, పసలపూడి రవి కుమార్, బైపిన సాయి రామకృష్ణ, హర్ష వర్ధన్ సహకార సంఘ ఉద్యోగస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ తరపున ఆర్థిక సహాయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రైవేట్ ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లోని సభ్యుడు అయినటువంటి గుండెపల్లి రామకృష్ణ ఈనెల 7వ తారీఖున మరణించడం జరిగినది గురువారం యూనియన్ లో సభ్యుడు అయినందువలన యూనియన్ తరపున కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయలు మరియు తోటి వర్కర్ల సహాయార్థం 11,500 మొత్తం 16,500 ఆ కుటుంబానికి అసోసియేషన్ తరపున అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎస్పీ వెంకన్న ప్రెసిడెంట్ రొంగల హరీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఎలక్ట్రిషన్ మరియు ప్లంబర్లు యూనియన్ లో జాయిన్ కావాలని కోరుకుంటున్నాం గవర్నమెంట్ కూడా గతంలో నిలిచిపోయినటువంటి పథకాలను ఇప్పుడు ఓపెన్ చేస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ యూనియన్ లో జాయిన్ అవి లేబరు గుర్తింపు కార్డులు బిఓసి కార్డ్స్ అప్లై చేసుకోవాలని కోరుకుంటున్నాము అని అన్నారు సెక్రటరీ మరపట్ల శ్రీనివాస్ కోశాధికారి చిన్నప్ప శ్రీనివాస్ సిహెచ్ డానియల్ జి రాజేష్ కే రామకృష్ణ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# కొవ్వూరులో అంబటి రాంబాబుకు ఘన స్వాగతం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి రాంబాబు బెయిల్ పై విడుదలై ఇంటికి వెళుతున్న సమయంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆంక్షలు విధించడం హేయమైన చర్య అని కొవ్వూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైల్ నుండి బెయిల్ పై విడుదలై వెళుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గం ఇన్చార్జ్ తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో కొవ్వూరు నియోజకవర్గం వైసీపీ శ్రేణులు పట్టణంలోని రోడ్డం రైల్వే బ్రిడ్జి సమీపంలో ఘనస్వాగతాన్ని పలికారు. పూలమాలలతో దుశాలువాలతో సత్కరించి హారతులు పట్టారు. ఈ సందర్భంగా కొవ్వూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తెల్లారి వెంకట్రావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తుందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత అంబటి రాంబాబు ను అక్రమంగా అరెస్టు చేసి సెంట్రల్ జైలుకు తరలించి కక్షపూరిత చర్యలకు పాల్పడ్డారని నేడు న్యాయమే గెలిచిందని అంబటి రాంబాబు బెయిల్ పై విడుదలై రావడం జరిగిందని అయినా కూటమి ప్రభుత్వం కక్షపూరిత చర్యలను వీడలేదని మండి పడ్డారు. ప్రభుత్వ విధానాలను కక్షపూరిత చర్యలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ఓటుతో బుద్ధి చెబుతారని రానున్నది వైసీపీ ప్రభుత్వమేనని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి



తోట రామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి , కౌన్సిలర్ చీర అరుణ,కొవ్వూరు నియోజకవర్గం వైసీపీ నాయకులు గంధం సాయి, దేవ గుప్తాపు లక్ష్మణరావు, ఎస్సీ సెల్ నాయకులు గుబతాలు సురేష్, కవల నాగేశ్వరరావు, పరిమి సోమరాజు, కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మఠం లో ఘనంగా శ్రీ రాయర రథోత్సవ వేడుకలు

**మంత్రాలయం, ఫిబ్రవరి 19 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలోశ్రీ రాఘవేంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవాలను పురస్కరించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి వారి పవిత్ర మూల పాదుకలకు పవిత్రోత్సవంలో భాగంగా శ్రీ రాయరా పాదుకలకు పుష్పాభిషేకం, కనకాభిషేకం, రత్నాభిషేకం సమర్పించారు. అనంతరం శ్రీ మఠం ప్రాకారంలోని పవిత్ర ప్రాంగణంలో ఘనంగా శ్రీ రాయర రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్స వాన్ని తిలకించడానికి కర్ణాటక, తెలం గాణ, మహారాష్ట్ర, నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు భక్తులను ఆశీర్వదించారు. తథనంతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ ఉత్సవ ఊరేగింపును శ్రీ స్వామీజీ ప్రారంభించారు.



# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు పట్టణం లో రాజీవ్ కాలనీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర బిజెపి నాయకులతో కలిసి శివాజీ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం ధర్మ స్థాపనకు ఎంతో పోరాటం చేశారని ఎంతోమందికి సూక్తిదాయకమైన వ్యక్తి అని శివాజీ మహారాజ్ ధర్మ సాహసాలు మంచితనం ధర్మస్థాపనకే అతను చేసిన పోరాటాలు ఎంతో మందికి ఆదర్శం అని స్త్రీ మూర్తులను అపారంగా గౌరవిస్తూ, పరాయి మతస్తుల పట్ల గౌరవంగా ఉంటూ.. దేశ రక్షణ కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఛత్రపతి శివాజీ స్ఫూర్తిదాయక పోరాటం చేసి, అదే పోరాటాన్ని తన వారసులలైన యావత్తు భారతీయులకు వారసత్వంగా అందించారు. మన దేశంలో పుట్టిన వారందరూ దేశం పట్ల అమ్మలాంటి ప్రేమను భక్తిని కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన శ్రీనివాస మూర్తి , అడబాల రామకృష్ణ , పిల్లలమర్రి మురళీకృష్ణ బోడపాటి ముత్యాలరావు . బిజెపి కొవ్వూరు మండల అధ్యక్షులు దేగల సునీత తాడిమల్ల



విజయ వాణి గెల్లా కేశవ, అడపాల రామకృష్ణ సాయిరాజ్ శివకృష్ణ బాదరాల ఉమామహేశ్వరరావు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందూ సామ్రాజ్య స్థాపకులు చత్రపతి శివాజీ మహరాజ్

**- జెండా ఊపి ఊరేగింపును ప్రారంభించిన..శ్రీ మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు**

**మంత్రాలయం, ఫిబ్రవరి 19 నీలగిరి వార్త**

హిందూ సామ్రాజ్య స్థాపకులు చత్రపతి శివాజీ మహరాజ్ అని మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు అన్నారు. గురువారం మంత్రాలయం ఆరేకటిక సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు జెండా ఊపి ఊరేగింపును ప్రారంభించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ముఖ ద్వారం ముందు నుంచి రాఘవేంద్ర కూడలి మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు అక్కడ నుంచి సంతమార్కెట్ లో ఏర్పాటు చేసిన సభావేదిక వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ పూర్తి పేరు శివాజీ భోంస్లే. ఆయన 1630 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలోని శివనేరి కోటలో జన్మించారు. ఆయన తండ్రి పేరు శాహాజీ భోంస్లే,తల్లి పేరు జీజాబాయి. జీజాబాయి చిన్ననాటి నుంచే శివాజీకి ధర్మం, న్యాయం,ధైర్యం గురించి మంచి బోధనలు చేశారు. ఆమె ప్రేరణతోనే శివాజీ గొప్ప నాయకుడిగా ఎదిగారు. శివాజీ మహారాజ్ చిన్న వయస్సులోనే యుద్ధ విద్యలు నేర్చుకుని, తన తెలివి, ధైర్యంతో అనేక కోటలను స్వాధీనం చేసుకున్నారు. ఆయన మొఘల్ సామ్రాజ్యానికి ఎదురు నిలబడి, స్వరాజ్యాన్ని స్థాపించిన గొప్ప రాజు. ఆయన పరిపాలనలో ప్రజల సంక్షేమం, స్త్రీల గౌరవం, సమానత్వం ఎంతో ముఖ్యంగా భావించారు. 1674లో రాయగఢ్ కోటలో ఆయన ఛత్రపతిగా పట్టాభిషేకం జరిగిందనీ వారు తెలిపారు. మంత్రాలయం ఆరెకటిక సంఘం



అధ్యక్షులు నరసింహ రావు, సలహా దారులు సోమోజి రావు, అధ్యక్షులు రానోజీ రావు, ఉపాధ్యక్షులు భీమోజి రావు,బర్మోజి రావు, ప్రధాన కార్యదర్శి బందోజి రావు, జాయింట్ సెక్రటరీ హుసెంజి రావు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ, కోశాధికారి ఖాసీం రావు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ హుస్సెని, రవిరావు తదితర ఆరేకటిక సంఘం కుల బంధువులు పాల్గొన్నారు.



# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి మండలం హిందూ బంధువులు బిజెపి కార్యకర్తలు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల జరిగాయి తాళ్లపూడి మెయిన్ సెంటర్లో కన్యాక పరమేశ్వరి ఆలయం వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం ధర్మం స్థాపన కోసం ఎంతో పోరాటం చేశారని దేశ రక్షణ కోసం హిందూ ధర్మ పరిరక్షణ కోసం చత్రపతి శివాజీ స్ఫూర్తిదాయక పోరాటం పోరాటం చేసిన వ్యక్తిని శివాజీ ఆశయాలు యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుల ఇందుగుల రామకృష్ణ గోకవరపు జితేంద్ర రవి వెలుగు బండి బాలకృష్ణ కదలి కిరణ్ అప్పన జగదీష్ ప్రజల సత్యనారాయణ విశ్వహిందూ పరిషత్ చివ్వూరి శీను బుర్ర శ్రీరామమూర్తి జొన్నకూటి రవితేజ మారం కృష్ణ ప్రసాద్ జి మణి వర్మ విద్యార్థులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.